ప్రజాశక్తి

శనివారం 31 మే 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

ముందే పలకరించిన తొలకరి

విత్తనాల కోసం రైతుల ఎదురుచూపులు - జిల్లాలో భారీ వర్షం, పలు ప్రాంతాల్లో జలమయం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో ఈ ఏడాది వర్షాకాలం ముందే ప్రవేశించింది. రుతు పవనాలు ముందుగా రావడంతో పాటు బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం రాత్రి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసి పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. సహజంగా ఖరీఫ్ జూన్ ఒకటో వారం దాటిన తరువాత ప్రారంభం అవుతుంది. ప్రతి యేటా జూన్ 5వ తేదీ తరువాత నైరుతి రుతు పవనాల ప్రభావంతో వర్షాలు ప్రారంభం అవుతాయి. ఏటా మే 25 నుంచి జూన్ 7 వరకు రోహిణీ కార్తె ప్రభావంతో ఎండలు తీవ్రంగా ఉంటాయి. వడగాల్పులు వీస్తాయి. కానీ ఈఏడాది దాదాపు10 రోజుల ముందుగానే వర్షాలు ప్రారంభం అయ్యాయి.

కొన్నిరోజులుగా అడపాదడపా జిల్లాలో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాతావరణం

పల్నాడు జిల్లా నరసరావుపేట మండలంలో దుక్కులు.. గుంటూరులో శుక్రవారం వర్షంతో జలమయమైన రోడ్లు

చల్లబడింది. వ్యవసాయ పనులు ప్రారంభమై రైతులు ముందస్తు సాగుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే బోర్లు సదుపాయం ఉన్న కొంత మంది రైతులు వేసవిలోనే కొన్నిపంటలను సాగు చేశారు. స్వల్పకాలిక వంగడాలతో 65 రోజుల్లో సాగుకు ఉపక్రమించారు. అయితే ఈ ఏడాది మేలోనే వర్షాలు ప్రారంభం కావడం వల్ల ఈ సమయంలో మినుము, పెసర సాగు చేస్తే పైర్లు మునిగిపోతాయని భావించి కొంత మంది వెనుకంజ వేశారు. సాధారణ సీజన్‌లో తొలకరి పంటలుగా పండించే పైర్ల వైపు సాగుకు మొగ్గ చూపుతున్నారు. ప్రధానంగా పిల్లిపెసర, పచ్చిరొట్ట పంటల సాగుకు సమాయత్తం అవుతున్నారని అధికారులు తెలిపారు. భూసారాన్ని పెంచేందుకు జిప్సం, జీలుగ, పిల్లిపెసర వేయడంపై రైతులు దృష్టి సారించారని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు ▶ 2లో

సమైక్యత ర్యాలీ అనంతరం సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు

ఉగ్రవాదుల కుట్రలు తిప్పికొట్టిన ప్రజలు

- కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఐక్యత చాటిన దేశం
- ఉగ్ర దారుడులను అరికట్టడంలో కేంద్రం విఫలం
- భారీ జాతీయ జెండాతో సమైక్యతా ర్యాలీలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

ప్రజాశక్తి - క్రోసూరు

ఉగ్రవాద దాడులను అరికట్టడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విఫలమైందని, మతసామరస్యాన్ని దెబ్బతీసి దేశంలో చిచ్చు పెట్టాలనాకున్న ఉగ్రవాదుల కుట్రలను దేశ ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు అన్నారు. మండల కేంద్రమైన క్రోసూరులో సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం మతసామరస్యం, దేశసమగ్రత పరిరక్షణ కోసం సమైక్యతా ర్యాలీ నిర్వహించారు. దొడ్లేరు రోడ్డు వద్ద నుండి బస్టాండ్ సెంటర్ వరకు 100 మీటర్ల జాతీయ జెండాను ప్రదర్శిస్తూ సాగిన ర్యాలీ అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ▶ 2లో

రేషన్ డీలర్లతో మాట్లాడుతున్న మంత్రి మనోహర్

రేషన్ షాపుల్లో ట్రైల్‌రన్

పరిశీలించిన పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

అక్రమాలకు తావు లేకుండా ప్రజా పంపిణీ విధానాన్ని అమలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం నుంచి చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకులు సరఫరా చేయనున్న నేపథ్యంలో తెనాలిలో శుక్రవారం ట్రైల్‌రన్ నిర్వహించారు. స్థానిక తోటవారి వీధి, బుర్రిపాలెం రోడ్డు లక్ష్మీనగర్ చౌక ధరల దుకాణాల్లో రేషన్ సరఫరాను మంత్రి పరిశీలించారు. ఈపోస్ మిషన్లు, కాటాల పనితీరును తనిఖీ చేశారు. ప్రతినెలా 1 నుంచి 15వ తేదీల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల వరకు రేషన్ దుకాణాల్లో సరుకులు పంపిణీ చేసేవిధంగా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. వికలాంగులు, 65 ఏళ్ల దాటిన వృద్ధులకు 5లోపు ఇంటికే రేషన్ సరఫరా చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 15.56 లక్షల మంది వృద్ధులు, వికలాంగులు లబ్ధి పొందనున్నారని తెలిపారు. క్రితం కంటే పది శాతం అదనంగా సరుకులను రేషన్ డిపోల్లో అందుబాటులో ఉంటాయని, నాణ్యమైన బియ్యాన్ని పంపిణీ చేయనున్నామని చెప్పారు. ఇప్పటి వరకు మొబైల్ డిస్పెన్స్ యూనిట్లలోని ఈ-పోస్ మిషన్లలో సాఫ్ట్‌వేర్‌ను తొలగించి రేషన్ డీలర్ల వద్ద వున్న ▶ 2లో

ఎస్సీలపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని

డిజిపికి కెవిపిఎస్ ఫిర్యాదు

ప్రజాశక్తి - మంగళగిరి

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం డొంకాడ గ్రామంలో ఎస్సీలపై దొంగతనం మోపి కులం పేరుతో దూషించడంతోపాటు దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ శుక్రవారం రాష్ట్ర డిజిపికి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ మేరకు వివరాలను కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్రా మాల్యాద్రి తెలిపారు. డొంకాడ గ్రామ మాల, మాదిగలైన అయినవెల్లి స్వర్ణరాజు, అయినవిల్లి దయాసాగర్, గుమ్మడి పోతురాజు, ఈది కిషోర్ అనే నలుగురు నక్కపల్లి మండలం గొడిచెర్ల కొత్తూరు గ్రామానికి చెందిన మంతిని నానాజీ వద్ద టెంట్‌హౌస్, మైక్ లైటింగ్ పని చేస్తూ చుట్టు ప్రక్కల గ్రామాల్లో పెళ్లిళ్లకు, పండగలకు మైక్, లైటింగ్, కళ్యాణ మండపాలు వేస్తూ ఉంటారు. ఇటీవల డొంకాడ గ్రామంలో కాపు సామాజిక తరగతికి చెందిన జీని లచ్చబాబు వివాహానికి మైక్, లైటింగ్ ఏర్పాటు చేవారు. పెళ్లిలో సెల్‌ఫోన్ పోయిందంటూ ఈనెల 18న సాయంత్రం ఐదు గంటలప్పుడు లైటింగ్, కళ్యాణ మండపం విప్పుతున్న వారి దగ్గరికి పెళ్లి కుమారుని తండ్రి సత్యనారాయణ కర్ర పట్టుకుని వచ్చి బూతులు తిడుతూ సెల్‌ఫోన్ ▶ 2లో

గుంటూరులో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి

ప్రజాప్రతినిధి ఎలా ఉండాలో చూపిన వెంకటపతి

33వ వర్ధంతి సభలో నాయకులు - గుంటూరు, పల్నాడు జిల్లాల్లో నివాళులు

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా విలేకర్లు

దేశ సమైక్యత, సమగ్రత పరిరక్షణ కోసం పుతుంబాక వెంకటపతి స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు, గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ అన్నారు. పుతుంబాక వెంకటపతి 33వ వర్ధంతి సందర్భంగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లో శుక్రవారం వర్ధంతి సభలు నిర్వహించారు. వెంకటపతి చిత్రటాలకు పూలమాలలేసి నివాళు లర్పించారు. పల్నాడు జిల్లా క్రోసూరులోని బొగ్గవరపు గురవయ్య డిగ్రీ కళాశాలలో సభకు గుంటూరు విజయ్‌కుమార్ అధ్యక్షత వహించారు. గుంటూరు బ్రాడీపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో, ఫిరంగిపురం మండలం తక్కెళ్లపాడు సభలో నేతాజి మాట్లాడారు. ప్రజల కోసం ప్రజాప్రతినిధులు ఎలా పనిచేయాలో వెంకటపతి చూపించారని, ఊటుకూరు సర్పంచ్‌గా, ఫిరంగిపురం సమితి అధ్యక్షులుగాను, సత్తెనపల్లి ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వహించి ప్రజా సమస్యలపై, రైతాంగ సమస్యలపై పనిచేసి ఈ ప్రాంత ప్రజల్లో చెరగని ముద్ర వేశారని అన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో సిపిఎం నిర్మాణంలో కీలకంగా వ్యవహరించారని, జిల్లా కార్యదర్శిగా పార్టీని నిలబెట్టారని చెప్పారు. రైతు సమస్యలపై విస్తృత అధ్యయనం, పరిశీలన చేశారని, జిల్లాలో ఎక్కడ రైతాంగ సమస్య వచ్చినా ప్రత్యక్షంగా అక్కడకు వెళ్ళి పరిష్కారానికి కృషి చేసేవారన్నారు. ఆయన ప్రాతినిధ్యం వహించిన ప్రాంతాల్లో రహదారులు, పాఠశాలల భవనాల నిర్మాణానికి ▶ 2లో

అంగీకారపత్రాన్ని మేయర్, కమిషనర్‌కు ఇస్తున్న చుక్కపల్లి ట్రస్ట్ ప్రతినిధులు

వీధి కుక్కల నియంత్రణకు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సాయం

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వీధి కుక్కల సంతాన నియంత్రణకు సంబంధించి నగరపాలక సంస్థకు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం తోడ్పాటు అందించడం అభినందనీయమని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపునిచ్చిన పి4కు స్పందించిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పయనీర్‌గ్రూప్, చుక్కపల్లి శంకరరావు చారిటబుల్ ట్రస్ట్ తరుపున చుక్కపల్లి రాకేష్ ఏబిసికి తోడ్పాటు అందిస్తామని అంగీకార పత్రాన్ని శుక్రవారం మేయర్, కమిషనర్ అందిం చారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ మాట్లాడుతూ నగరంలో షుమారు 30 వేల వీధి కుక్కలు ఉన్నాయని గుర్తించామని, వాటికి తక్షణం సంతాన నియంత్రణ సర్జరీలు, ర్యాబీస్ వ్యాక్సీన్ చేయించాల్సి ఉందన్నారు. ఏబిసి, యాంటి ర్యాబీస్ వ్యాక్సినేషన్ కోసం ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పయినీర్ గ్రూప్, చుక్కపల్లి శంకరరావు చారిటబుల్ ట్రస్ట్‌లు నెలకు రూ.3 లక్షలు చొప్పున 10 నెలలపాటు అందించడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. సదరు నిధులను వినియోగించుకొని రోజువారీ షెడ్యూల్ సిద్ధం చేసుకొని, నగరంలో వీధి కుక్కలకు ఏబిసి చేయించడం ద్వారా నగరంలో వీధి కుక్క కాటులు, ర్యాబీస్ వ్యాధి విస్తరణను అడ్డుకోవచ్చని తెలిపారు. కార్యక్ర మంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పయనీర్ గ్రూప్, చుక్కపల్లి శంకరరావు చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కార్మిక సమస్యల పరిష్కారానికి సిఐటియు రాజీలేని పోరాటాలు

ప్రజాశక్తి-గుంటూరు

ఐక్యత-పోరాటం నినాదంతో 1970లో ఆవిర్భవించిన సిఐటియు ఆనాటి నుండి దేశవ్యాప్తంగా కార్మికులందరినీ ఐక్యం చేసి ఉద్యమిస్తుందని ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు అన్నారు. సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక శ్రీనివాసరావుపేటలోని మున్సిపల్ కార్మికుల మస్టర్ పాయింట్‌లో సిఐటియు జెండాను సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముత్యాలరావు మాట్లాడుతూ 1970 మే 30వ తేదీన కలకత్తాలో సిఐటియు ఆవిర్భవించిందన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహిస్తుందన్నారు. అన్ని కార్మిక సంఘాలను ఒకతాటిపైకి తెచ్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తుందని చెప్పారు. బి.లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలు రద్దు చేసి, తీసుకొచ్చిన లేబర్ కోడ్ వల్ల కార్మికులు కట్టుబానిసలుగా మారిపోతారని, సంఘం ఏర్పాటు చేసుకునే హక్కు, సమ్మె హక్కు, సామాజిక భద్రత వంటి అన్ని హక్కులూ కోల్పోతారన్నారు. లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా, ఇతర అనేక సమస్యలపై జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు గుంటూరు మల్లికార్జునరావు, చల్లాపల్లి కిన్నెర్, బాలకృష్ణ, మణి, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

ముందే పలకరించిన తొలకరి

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. పూర్తి మెట్ట ప్రాంతంలో బోర్లు సదుపాయాలు ఉన్న వారు కొద్ది మాత్రమే ప్రీ మాన్‌సూన్ డ్రై సోయింగ్స్ కింద మినుము, పెసర, పిల్లిపెసర వేశారు. తొలకరి ముందే ప్రారంభమైనా రైతులకు ప్రభుత్వం నుంచి సబ్సిడీ విత్తనాలు ఇంత వరకు జిల్లాకు రాలేదన్న విమర్శలు లేకపోలేదు.

ఇదిలా ఉండగా వర్షాలతో వేసవి తీవ్రత తగ్గినా ఉక్కపోత కొనసాగుతోంది. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు తీవ్ర ఎండ, ఉక్కపోత కొనసాగింది. సాయంత్రం 6 గంటల తరువాత వాతావరణం చల్లబడింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో రాత్రి 7 గంటల నుంచి భారీ వర్షం 9 గంటలకు కురిసింది. గుంటూరులోని డొంకరోడ్డు మూడు వంతెనలు, కంకరగుంట ఆర్‌యుబి వద్ద వర్షం నీరు నిలిచింది. భారీ వర్షంతో పలుచోట్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొన్ని గ్రామాల్లో విద్యుత్‌కు సరఫరాకు అంతరాయం కలిగింది. రోడ్లపైకి వర్షం నీరు చేరి రోడ్లన్నీ బురదమయంగా మారాయి. వేసవి కాలం రోహిణీ కార్తెలో ఇంత భారీ వర్షం ఇటీవల కాలంలో ఇదే మొదటి సారని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. వట్టిచెరుకూరు, పెదకాకాని, కాకుమాను, తాడికొండ, మంగళగిరి, తెనాలి, ఫిరంగిపురం, చేబ్రోలు, పెదనందిపాడు మండలాల్లో భారీ వర్షం కురిసింది.

రేషన్ షాపుల్లో ట్రైల్‌రన్

(మొదటి పేజీ తరువాయి)

ఈ-పోస్ మిషన్లలోకి కొత్త వెర్షన్ సాఫ్ట్‌వేర్‌ను అప్‌లోడ్ చేశామన్నారు. రేషన్ దుకాణాల్లోనే ఈ-పోస్ మిషన్‌లో కార్డు నంబరును ఎంటర్ చేసి కార్డుదారుల వేలిముద్రలతో రేషన్ పొందాల్సి ఉంటుందన్నారు. రేషన్ షాపుల వద్ద ఏర్పాట్లు చేసిన బోర్డులపై జిల్లా స్థాయి అధికారుల నుంచి గ్రామస్థాయి అధికారుల వరకు ఫోన్ నంబర్లు ఉంటాయన్నారు. 9260 ఎమ్‌డియు వాహనాలకు బదులుగా డివిజన్లో 29.760 వేల రేషన్ దుకాణాలను పునరుద్ధరించామని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 96 శాతం ఈకెవైసి పూర్తయిందని, కొత్తగా మార్పులు, చేర్పుల ద్వారా డిజిటల్ కార్డు పొందగలరన్నారు. రాష్ట్రంలో 1.46 కోట్ల కొత్త కార్డులను అందించబోతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ వి.సంజనాసిన్హా, జిల్లా లీగల్ మెట్రాలజీ జాయింట్ కంట్రోలర్ ఎం.మాధురి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

డిజిపికి కెవిపిఎస్ ఫిర్యాదు

(మొదటి పేజీ తరువాయి)

దొంగిలించారని నింద మోపడంతోపాటు కొట్టాడు. అతని కుటుంబ సభ్యులు సైతం వారిని జుట్టుపట్టుకుని కొట్టుకుంటూ వినాయకుడు గుడి దగ్గరకు తీసుకెళ్లారు. ఇతర పెత్తందార్లు సైతం అక్కడికొచ్చి ఎస్సీలను కొట్టారు. ఇది తెలిసిన ఎస్సీ కాలనీ వారు వచ్చి ప్రశ్నించగా వారిపైనా కాపు సామాజిక తరగతికి చెందిన జీను లచ్‌బాబు, ప్రగడ దివాకం, ప్రగడ జగదీశ్వరరావు, ప్రగడ శివాజీ, చందిన రమణ, ఆకేటి శ్రీను, ప్రగడ నానాజీ, ప్రగడ శివ, కర్రి చందు, సురేష్, ప్రగడ గనేంద్ర ప్రగడ వంశీ, కుర్ర సాయి, ప్రగడ దొర తదితరులు దాడి చేశారు. దీనిపై ఈనెల 19న తేదీన నక్కపల్లి పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. అయితే నిందితులపై పోలీసులు బలహీనమైన సెక్షన్ల కింద కేసులు పెట్టారని, దీనివల్ల బాధితులకు అన్యాయం జరుగుతుందని డిజిపికి మాల్యాద్రి వివరించారు. నిందితులపై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదుతోపాటు అరెస్టు చేయాలని, దళితులకు రక్షణ కల్పించాలని కోరారు. వినతిపత్రాన్ని అనకాపల్లి జిల్లా కలెక్టర్‌తోపాటు ఎస్పీకి పంపించామన్నారు.

ప్రజాప్రతినిధి ఎలా ఉండాలో చూపిన వెంకటపతి

(మొదటి పేజీ తరువాయి)

ప్రాధాన్యమిచ్చారని చెప్పారు. నేటి యువతరం ఆయన స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గుంటూరు సభలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు, క్రోసూరు సభలో ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య, సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ, జి.రవిబాబు, ఎ.లక్ష్మీశ్వర్‌రెడ్డి, ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ

సత్తెనపల్లిలో

శాసనసభలో, జెడ్పీ సమావేశాలలో జిల్లాలోని సమస్యలను ప్రస్తావించి వాటి పరిష్కారానికి కృషి చేశారన్నారు. పంటలకు మద్దతు ధరల సమస్యలపై నిరంతరం కృషి చేశారన్నారు. వెంకటపతి ఆధ్వర్యంలో సాగర్ నిర్మాణానికి సత్తెనపల్లి పాత బస్టాండు ప్రాంతంలో 50 వేల మంది రైతులను సమీకరించి సభ ఏర్పాటు చేసి నాగార్జునసాగర్ నిర్మించి తీరాల్సిందేనని పట్టుపట్టగా అప్పటి నెహ్రూ ప్రభుత్వం నాగార్జునసాగర్ నిర్మాణానికి తీర్మానం చేయాల్సి వచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాట కాలంలో తెలంగాణ పోరాట యోధులకు అవసరమైన తుపాకులను అచ్చంపేట పోలీస్ స్టేషన్‌పై దాడి చేసి తుపాకులను సేకరించి వెంకటపతి వారికి అందించారని తెలిపారు. నేడు కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చాక దేశ సమైక్యత, సమగ్రతలు ప్రశ్నార్థకమయ్యాయని, భారత రాజ్యాంగంలో పొందుపరిచిన లౌకిక స్ఫూర్తి, సమానత్వం, ప్రజాస్వామ్య హక్కులకు భంగం వాటిల్లే ప్రమాదం వుందన్నారు. ఉగ్రవాదాన్ని అణిచేపేరుతో దేశంలో మతతత్వాన్ని రెచ్చగొట్టే చర్యలు చేపడుతున్నారన్నారు. వీటికి వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా సత్తెనపల్లి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో పుతుంబాక వెంకటపతి నారక స్తూపానికి సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య, పిన్నమనేని పాములయ్య పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సిపిఎం సత్తెనపల్లి పట్టణ కార్యదర్శి డి.విమల, నాయకులు ఎ.వీరబ్రహ్మం, కె.శివదుర్గారావు, ఎం.హరిపోతురాజు, పి ప్రభాకర్, జె.రాజ్ కుమార్, జి.బాలకృష్ణ, జి.యేసురత్నం, జి.రజిని పాల్గొన్నారు. గుంటూరు సభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇ.అప్పారావు, నాయకులు బి.లక్ష్మణరావు, ఎమ్.ఎ.చిష్టీ, బి.ముత్యాలరావు, వై.కృష్ణకాంత్, బి.శ్రీనివాసరావు, కె.శ్రీనివాస్, కె.పద్మ, ఎస్.పద్మ, జి.వెంకట్రావు పాల్గొన్నారు. ఫిరంగిపురం మండలం తక్కెళ్లపాడులో సిపిఎం మండల కార్యదర్శి షేక్ మస్తాన్వలి అధ్యక్షతన సభ నిర్వహించారు. చిత్రపటానికి వై.నేతాజీ పూలమాలలేసి మాట్లాడారు. వెగిరెడ్డి, బి.రామకృష్ణ, జి.వెంకటేశ్వరరావు, హరిబాబు, కె.శివ, అంకమ్మరావు పాల్గొన్నారు. పెదనందిపాడులోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో వెంకటపతి చిత్రపటానికి పాశం రామారావు పూలమాలలేసి మాట్లాడారు. మండల కార్యదర్శి డి.రమేష్ బాబు, నాయకులు జె.రామారావు, ఎన్.రాజేంద్ర, ఎం.లక్ష్మి, కె.చంద్రరావు పాల్గొన్నారు.

క్రోసూరులో నివాళులర్పిస్తున్న సిహెచ్ బాబురావు తదితరులు

ఫిరంగిపురంలో వెంకటపతి చిత్రపటానికి పూలమాల వేస్తున్న వై నేతాజీ

పెదనందిపాడులో నివాళులర్పిస్తున్న నాయకులు

ఉగ్రవాదుల కుట్రలు తిప్పికొట్టిన ప్రజలు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన సభలో బాబురావు మాట్లాడుతూ దేశ ప్రజలను ఐక్యం చేసి, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవాల్సిన కేంద్రం, బిజెపి మతోన్మాదాన్ని రెచ్చగొట్టబూనుకోవడం శోచనీయమన్నారు. కొందరు బిజెపి నాయకుల వ్యాఖ్యలు ఉగ్రవాదుల దాడిలో మరణించిన కుటుంబాలను అవమానాలకు గురిచేసే విధంగా ఉన్నాయని, అయినా బిజెపి వారిపై చర్య తీసుకోలేదని విమర్శించారు. సైన్యం, దేశ ప్రజలు మోడీకి పాదాభివందనం చేయాలని బిజెపి నేతలు ప్రకటించటం సిగ్గుచేటన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ప్రజలంతా ఒకే మాటపై నిలబడి ఉగ్రవాదుల కుట్రలను తిప్పికొట్టారన్నారు. కల్నల్ సోఫియా కురేషిని ఉగ్రవాద సోదరి అని సంభోదించిన బిజెపి మంత్రిని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పు పట్టినా, మోడీ నోరు విప్పలేదన్నారు. ఆపరేషన్ సిందూర్ జరుగుతుండగా కాల్పుల విరమణను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ముందుగానే ప్రకటించి మన దేశ అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నాడని, ఇది మన దేశ సార్వభౌమత్వానికి విఘాతమని చెప్పారు. దేశ ప్రజలకు రక్షణ కల్పించాలేని బిజెపి, మోడీకి చంద్రబాబు, పవన్ కల్యాణ్ భజన చేయటం తగదన్నారు. సహనంతో ఉన్న ప్రజల్నే పవన్ కల్యాణ్ నిందించడం, రెచ్చగొట్టడం గర్హనీయమన్నారు. కార్యక్రమంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్, కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు వై.రాధాకష్ణ, ఎ.లక్ష్మీశ్వర్‌రెడ్డి, జి.రవిబాబు, మండల కార్యదర్శి టి.హనుమంతరావు, నాయకులు ఏపూరి వెంకటేశ్వర్లు, రావెళ్ల వెంకటేశ్వర్లు గుంటుపల్లి రజని, ధరణికోట విమల పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : చెంచుపేట ప్రజా సంఘాల కార్యాలయంలో దేశ సమగ్రత సమైక్యత అంశంపై శుక్రవారం సదస్సు నిర్వహించారు. తెనాలి సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు ములకా శివసాంబిరెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ కాశ్మీర్ పెహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 26 మంది పర్యాటకులు మృతి చెందారన్నారు. దేశంలో పౌరులకు రక్షణ కరువైందని అన్నారు. సిపిఎం కమిటీ కార్యదర్శి కొల్లిపర బాబు ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ చర్యలు ఉగ్రవాదులను ఒంటరి చేసి, వేరుచేసే విధంగా లేవని చెప్పారు నిజాయితీ గల మహిళ మిలటరీ అధికారిణిపై బిజెపికి చెందిన మంత్రులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు. హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరించకుండా ఈ దేశాన్ని ఎం చేయాలనుకుంటున్నారని ప్రశ్నించారు. ఉగ్రవాదులకు అనుకూలమైన చర్యలను తిప్పికొట్టాలని, దేశ సమైక్యత, సమగ్రత కాపాడటంలో ప్రతి కార్యకర్త ముందుండాలని కోరారు. కార్యక్రమంలో కె రవికుమార్, శెట్టియోసేబు, జి వెంకటసుబ్బయ్య, ఆంజనేయులు, చిన గోపాలరావు, ఎం వెంకటేశ్వర్లు, ఎన్ రాజ్యలక్ష్మి ఎఎల్ సునీత, ఈశ్వరి చంద్రకళ, కళ్యాణి, ఎం సాంబశివరావు, పోతురాజు సిహెచ్ శేషగిరిరావు, ఎం దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బాబుప్రసాద్

పారిశుధ్యంలో సమూల మార్పులు రావాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ ద్వారా వార్డుల్లో పారిశుధ్యంలో సమూల మార్పు రావాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ కెవిపి కాలనీ, భానుప్రసాద్ కాలనీ, శశాంక్ గోయల్ కాలనీల్లో స్పెషల్ శానిటేషన్ పనులు, వెంగళాయపాలెం టిడ్కో గృహ సముదాయాలు, నల్లపాడులోని పలు ప్రాంతాల్లో పర్యటించి అధికారులకు పలు తగు ఆదేశాలు ఇచ్చారు. పర్యటనలో టిడ్కో ఎస్ఈ ఉమాశంకరశాస్త్రి, ఈఈ కోటేశ్వరరావు, కార్పొరేటర్ కె.గురవయ్య, జిఎంసి డిఈఈ శ్రీనివాస్, టిడ్కో డిఈఈ సేతుబాబు, ఎస్ఎస్ రాజేష్, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- తాడేపల్లి

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి జూన్ రెండో తేదీన జరిగే ధర్నా వాల్ పోస్టర్‌ను సిపిఐ నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య, సహాయ కార్యదర్శి తుడి మెళ్ల వెంకటయ్య ఈ కార్యక్రమంలో జి.సాంబిరెడ్డి, ఎస్.కె. భాషా, బి.శ్రీనివాస్‌రెడ్డి, సీతారామయ్య, శ్రీను, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని చైర్మ న్ ఎస్.కె.రఫాని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 21 అంశాలపై చర్చ, ఆమోదం ఉంటాయన్నారు. సమావేశానికి కౌన్సిలర్లు తప్పక హాజరు కావాలన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

(గుంటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు ఫైల్)

E.P. 100/2024 in O.S. 1257/2023

Between :

Bisabathuni Durga Malleswara Rao... DHR

AND

Talluri Vara Kumari .... JDR

పై నెంబరు ఇ.పి.లో ఈ దిగువ షెడ్యూలు దాఖలా జెడిఆర్ యొక్క స్థిరాస్తిని పై కోర్టు వారిచే ది. 21-6-2025వ తేదీ ఉదయం 10-30 గం.ల లగాయతు వేలం వేయబడును. కావలసిన వారు వేలంపాటలో పాల్గొని పాడుకొనవచ్చును.

షెడ్యూలు

The Property situated in Guntur Distgrict, Tenali Sub-District, Tenali Municipality Extension Area, Chinnaravuru Village, D.No. 122/5, an extent of Ac.0.71 cents out of which the land in an extent of Ac.0.61 3/4 cents which was divided into plots in which Plot No.5, in an extent of 205 Sq.yards of site and shed therein bounded by :

East : 18 Ft. wide joint road which is left for movement - 34-06 Ft.

South : Property of Plot No. 6-53-06 Ft.

West : 03 Ft. wide joint road which is left for movement - 34-06 Ft.

North : Property of Plot No.4 sold to Thalluri Jaya Sri - 53-06 Ft.

with in the above said boundaries, the Plot No. 5 in an extent of 205 Sq. yards or 171-26 Sq. meters of house site and shed there in

DHR Value Rs. 20,00,000/-

Amina Value Rs. 15,00,000/-

Sale Date : 21-6-2025

Further HG : 27-6-2025

నోట్ : ఇ.సి. దాఖలా అన్యాక్రాంతములు లేవు

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

R. Subba Rao,
K.Umamaheswar
Advocate for DHR, Tenali,
Cell : 9885825675

వేలం ప్రకటన

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION) TENALI

EP 104/2024 in OS 551/2023

Between:

Bollimuntha Nagamalleswari ....DHR

VS

Bollimuntha Venkateswarlu .... JDR

పై నెంబరు గల ఇ.పి. లోని ఈ క్రింది షెడ్యూలు దాఖలా JDR తాలూకు స్థిరాస్థిని పై కోర్టు వారి ఎదుట ది.19-6-2025వ తేదీన ఉదయం గం. 10:30 ని. లకు వేలం జరుపబడును. కావున వేలంపాట పాడదలచినవారు పై కోర్టు వారి ఎదుట హాజరై వేలంపాట నందు పాల్గొనవచ్చును.

Schedule Property: Item Nos. (Item No.2 in document) Guntur District, Tenali Reg. District, Kolluru Sub -District, Vemuru Mandalm, Chadalawada Village area D.No. 94/B4 an extent Ac 0.52 cents wet land bounded by :-

East : Property belongs to Bollimuntha Subba Rao

South : Purchaged property item No.1 (Bollimuntha Venkateswarlu

West : Property belongs to Dasari Pakeeraiah

North : Property belongs to Bollimuntha Venkateswarlu

within these boundaries an extent of Ac.0.52 cents or 0.210 Hectors of wet land only.

Note: As per E.C. the J.D.R. Bollimuntha Venkateswarlu, purchased the schdule property from Emani Sudhakara Rao on 03-09-2016 under Doc No. 1193/2016 (2) of S.R.O. Kolluru (705). So there is no encumberances as per E.C.

వేలం తేది 19-6-2025

ఫరదర్ హియరింగ్ - 26-6-2025

DHR Value : Rs. 5,00,000/-

Amin Value : Rs. 10,00,000/-

Market Value : Rs. 17,00,000/- Per acre as per M.V. Basic Register

O/o. Peta Pitchalah,
Shaik Firoz Basha,
Peta Prathyusha,
DHR తరపున అడ్వకేట్స్, తెనాలి.
సెల్ : **9293052501**

తెనాలి చేరిన ముగ్గురు తోడుకోడళ్ల మృతదేహాలు

నివాళులర్పించిన మంత్రి నాదెండ్ల మనోహర్

మృతదేహాలకు నివాళులర్పిస్తున్న మంత్రి నాదెండ్ల

ప్రజాశక్తి - తెనాలి

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తోడికోడళ్ళు మృతదేహాలు శుక్రవారం తెనాలి చేరాయి. ఒకే కుటుంబంలో ముగ్గురి మృతి ఆ ప్రాంతంలో తీవ్ర విషాదాన్ని నింపింది. పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన తోడుకోడళ్ళు కన్నెగంటి సూర్యకుమారి(62), కన్నెగంటి సరస్వతి (65), కన్నెగంటి ఝాన్సీ రాణి (60) దైవదర్శనం కోసం గురువారం తమిళనాడు ప్రాంతం అరుణాచలం కారులో వెళుతుండగా బాపట్ల జిల్లా మేదరమెట్ల వద్ద రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన సంగతి తెలిసిందే. కారు నడుపుతున్న ఝాన్సీరాణి కుమారుడు నాగార్జున, ఆడపడుచు కె.పార్వతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా శుక్రవారం కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. విషయం తెలుసుకున్న మంత్రి నాదెండ్ల మనోహర్ అయా కుటుంబసభ్యులను పరామర్శించి, మృతదేహాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో తీవ్ర విషాదం నెలకొంది. ఎంతో అన్యోన్యంగా ఉండే తోడు కోడళ్ళు, గతంలో వారి భర్తలు వివిధ కారణాలతో మృతి చెందినా ఎంతో ఐక్యతగా ఉండేవారనీ, మృత్యువు కూడా వారిని విడదీయలేకపోయిందంటూ ఆ ప్రాంత మహిళలు, బంధువులు, కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

ఐదు గ్రాములు బంగారం చోరీ

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని 20వ వార్డులో నివాసముండే చల్లా పిచ్చయ్య ఇంటిలో శుక్రవారం తెల్లవారు జామున దొంగలు పడి ఐదు గ్రాముల చెవి దుద్దులు దొంగిలించారు. తాళం వేసి ఉన్న వేముల పద్మ ఇంటి తాళం దొంగలు పగలగొడుతుండగా పక్క ఇంటి యజమాని శివరాత్రి చిట్టిబాబు ఎవరు అని ప్రశ్నించి గట్టిగా కేకలు వేయడంతో దొంగలు పారిపోయారు. పల్సర్ బైక్‌పై వచ్చిన దొంగలు దాన్ని అక్కడే వదిలి పారిపోయారు. ఆ బైక్ కూడా దొంగతనం చేసిన బైకుగా పోలీసులు గుర్తించారు. రాడ్లు, డూప్లికేట్ తాళాలు అక్కడే వదిలేశారు. దొంగతనానికి ముందే రెక్కీచేసి తాళం వేసిన ఇళ్ళను చూసుకొని దొంగతనానికి ప్రయత్నించారని స్థానికులు చెబుతున్నారు. దొంగతనం జరిగిన గృహాన్ని సీఐ ప్రభాకర్, అర్బన్ ఎస్ఐ సంధ్యారాణి పరిశీలించారు. దొంగలు వదిలి వెళ్లిన ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఇకపై రేషన్ దుకాణాల వద్దే సరుకుల పంపిణీ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహశీల్దార్ .కరుణకుమార్ అధ్యక్షతన మండలంలోని రేషన్ దుకాణాల డీలర్లతో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ వచ్చే నెల నుంచి రేషన్ దుకాణాల వద్దే రేషన్ బియ్యాని పంపిణీ చేయాలని సూచించారు.కార్యక్రమంలో సిఎస్‌డిటి, విఆర్‌ఓలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - తాడేపల్లి : శనివారం తాడేపల్లి పట్టణ పరిధిలో, పురంసెంటర్, బోసు బొమ్మ సెంటర్, సాంబిరెడ్డి హోట ల్ రోడ్డు మున్సిపల్ ఆఫీస్ పరిసర ప్రాంతాల్లో నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయుట కొరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని విద్యుత్ సురేష్ బాబు, నులకపేట ఏఈ షణ్ముఖరావు తెలిపారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ గురజాల సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P.No. 98 / 2015 in O.S.No. 209 / 2011

బిట్వీన్:

కనగాల కృష్ణమూర్తి(డైడ్) & ఇతరులు ...డి. హెచ్. ఆర్స్.

మరియు

నెమలికొండ శ్రీనివాసరావు@శ్రీనివాసచారి ...జె.డి.ఆర్

ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్తిరాస్తిని పై కోర్టువారు ది.18-06-2025వ తేది ఉ.గం.10-30ని.ల లగాయతు బహిరంగవేలము వేయుదురు. కావున పాటదారులు వేలము షరతులు కోర్టులో తెలుసుకొని పాటలో పాల్గొనవచ్చును.

Schedule: Guntur Dt., at Present Palnadu Dt., Narasaraopet Registration Dist., Piduguralla Sub. Register, Piduguralla Municipal Limits, Door No.7-596/1 in D.No.410/A and Extent of 119.88 Sq.Yds. RCC Two Portion Building bounded by: **East:** Bazar, **South:** Mesala Veeraswamy site, **West:** Tellabati Reddaiah Site, **North:** Nemalikonda Jayalaxmi House.

ఇ.సి. దాఖలా అన్యాక్రాంతములు లేవు.

DHR Value: 50,000/-, Amin Value: 10,00,000/-

వేలము వాయిదా : 18-06-2025

ఫరదర్ హియరింగ్ : 25-06-2025

ఆచంట శ్రీనివాసరావు,

డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్, గురజాల. సెల్: 9849031191

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

మద్దూరి భాస్కర్ రెడ్డి S/o వెంకటేశ్వర రెడ్డి అను నేను ప్రత్తిపాడు గ్రామ వాసిని మా నాన్న గారైన మద్దూరి వెంకటేశ్వర రెడ్డి గారికి ప్రత్తిపాడు లో విక్రయ దస్తావేజు నెంబర్ 700/1979, 856/1984 ద్వారా వ్యవసాయ భూములు సంక్రమించి ఉన్నది.సదరు దస్తావేజు నేను అనగా మద్దూరి భాస్కర్ రెడ్డి రిజిస్టర్ ఆఫీసు దగ్గర నుండి 15-05-2025 తేదీ మధ్యాహ్నం 2:30 సమయంలో జిరాక్స్ నిమిత్తం వెళ్లగా మార్గ మధ్యలో పోయినవి వెంటనే చుట్టూ పక్కల వెతికిన ఒరిజినల్ దస్తావేజు కనిపించలేదు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నంబర్లకు, అడ్రస్ కు తెలియజేయగలరు.

ఇట్లు

మద్దూరి భాస్కర్ రెడ్డి **S/o** వెంకటేశ్వర రెడ్డి

ప్రత్తిపాడు గ్రామం సెల్:**9705775460**

ఫీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

గ్రామస్తులతో విచారణ చేస్తున్న అధికారి హనుమంతరావు

ప్రత్తిపాడు మండల పరిధిలోని పాత మల్లయ పాలెంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఏసుబాబుపై శుక్రవారం గ్రామస్తుల ఫిర్యాదు నేపథ్యంలో గుంటూరు జిల్లా డ్వామా విజిలెన్స్ అధికారి హనుమంతరావు సచివాలయంలో విచారణ చేశారు. గత వైసీపీ ప్రభుత్వం హయంలో ఫీల్డ్ అసిస్టెంటుగా ఏసుబాబు పని చేశారు. ఆ సమయంలో పనికి రాకుండా వేరే ప్రాంతంలో ఉన్న వారికి, ప్రభుత్వ శాఖ లో పని చేసే వారికి కూడా మస్టర్లు వేసి పేమెంట్ చేశారని గ్రామస్తులు మొదట ఎంపిడిఓకి ఫిర్యాదు చేయడంతో విచారణ చేసి తాత్కాలికంగా విధుల నుండి తొలగించారు. అనంతరం డ్వామా జిల్లా స్థాయి అధికారులకు డిసెంబర్ 12, 2004 వ సంవత్సరంలో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో విచారణకు వచ్చినట్లు డ్వామా విజిలెన్స్ అధికారి హను మంతరావు తెలిపారు. ఇదిలా ఉండగా ఫీల్డ్ అసిస్టెంట్‌కి రెండుసార్లు నోటీస్ జారీ చేసి తమ కార్యాలయానికి రావాలని తెలిపినా రాలేదన్నారు. విచారణలో ఏపిఓ ఏడుకొండలు, టిఏ రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి ఈవీఎస్ రెడ్డి ఉన్నారు.

లాఠీలతో పోలీసుల దాడిపై బార్ అసోసియేషన్ నిరసన

ప్రజాశక్తి - తెనాలి

ఇటీవల తెనాలిలో ఓ కేసులో నిందితులపై పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి, నడిరోడ్డుపై లాఠీలతో దాడి చేయటాన్ని ఖండిస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు భవనాల వద్ద న్యాయవాదులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బేతాళ ప్రభాకర్ మాట్లాడుతూ నిందితులను రిమాండ్ కు పంపాల్సిన పోలీసులు, చట్టాన్ని అతిక్రమించి దాడి చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి చర్యలు పునరావతం కాకుండా ఘటనకు బాధ్యులైన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు టి శ్రీనివాసరావు, ఎం మల్లికార్జునరావు , పిల్లి విద్యాసాగర్, మధిర సురేష్, దారా సాంబశివరావు, కె బెన్హర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు

పొన్నూరులో విధులు బహిష్కరించిన తెనాలి పట్టణంలో పోలీసులు దళిత ముస్లిం యువకులను నడిరోడ్డుపై అతి క్రూ రంగా హింసించడాన్ని ఖండిస్తూ శుక్రవారం పొన్నూరు బార్ అసోసియేషన్ సభ్యులు కోర్టు విధులకు గైర్హాజరయ్యారు. భారత రాజ్యాంగానికి విరుద్ధంగా పోలీసులు ప్రవర్తించిన తీరును పొన్నూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజీ సాహెబ్ ఖండించారు. యువకులను విచక్షణారహితంగా నడిరోడ్డుపై హింసించి కొట్టిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు.

పండగ వాతావారణంలో రేషన్ ఇవ్వాలి

ప్రజాశక్తి - చేబ్రోలు

చేబ్రోలు మండలంలోని చౌక ధరల దుకాణం డీలర్స్, విఆర్‌ఓలతో తహసీల్దార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించినట్లు తహశీల్దార్ కె.శ్రీనివాసశర్మ తెలిపారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జూన్ నుంచి డీలర్లను వాళ్ళ షాప్‌లోనే నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని ఆదేశించిందన్నారు. ప్రతి డీలర్ షాపులో పండుగ వాతావరణంలో స్థానిక ప్రజా ప్రతినిధులను పిలిచి, కార్డుదారులకు సరుకులు అందాలని సూచించారన్నారు. వయస్సు మీరిన వారికి 1వతేదీ నుంచి 5 తేదీ లోపల వారి ఇంటికి వెళ్లి రేషన్ అందజేయాలని ఆదేశించామన్నారు. ప్రతి డీలర్‌షాపులో లబ్ధిదారులకు మంచి నీళ్ళు, షెల్టర్ ఇవ్వాలని తెలిపారు. కార్డుదారులను క్యూలో నిల్చోబెట్టకుండా త్వరితగతిన సరుకు పంపిణీ చేయాలని తెలిపారు. స్టాక్ బోర్డు, లైసెన్స్ షాప్‌లో ఉండాలని, ఉదయం 8 నుంచి 12 గంటల వరకు సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు రేషన్ అందించాలని తెలిపారు. చట్ట వ్యతిరేక పనులు చేస్తే ఈసి యాక్ట్ కింద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో కార్యాలయ డిటి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, డీలర్స్, విఆర్‌ఓలు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

శుక్రవారం, నాగార్జున వర్సిటీ(మే 30): శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాపై అవగాహన కలిగేలా ఎఎన్ యులో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ తాత్కాలిక ఉపకులపతి కె గంగాధరరావు, తాత్కాలిక రిజిస్ట్రార్ జి సింహాచలం, దూరవిద్య కేంద్రం సంచాలకులు ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు,ఎఎన్‌యు పరీక్షల నియంత్రణ అధికారి ఆలపాటి శివప్రసాద రావు,యూజీ పరీక్షల సమన్వయ కర్త ఆచార్య ఎన్.వి. కష్ణారావు,ప్రొఫెసర్ పాల్ కుమార్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి సిద్ధయ్య, ప్రొఫెసర్ దివ్యతేజోమూర్తి, వెంకటేశ్వర్లు,డాక్టర్ మల్లిఖార్జున రావ్,వెంకటేశ్వర్లు, రత్తయ్య,డాక్టర్ ఎమ్ వి రమణ,వర్శిటీ బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

స్పిన్నింగ్ మిల్ కార్మికుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - చేబ్రోలు

ఉరి వేసుకున్న రవికుమార్

చేబ్రోలు గ్రామంలోని ఎన్ ఆర్ కె స్పిన్నింగ్ మిల్‌లో 10 సంవత్సరాలుగా పనిచేస్తున్న రవి కుమార్ (45) గురువారం రాత్రి స్పిన్నింగ్ క్వార్టర్‌లో ఉరివేసు కొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐడి వెంకటకృష్ణ తెలిపారు. విషయం తెలిసిన వెంటనే చేబ్రోలు ఎస్సై డి.వెంకటకష్ణ సంఘటన స్థలానికి చేరుకొని ఆత్మహత్యకు గల కారణాలపై విచారణ చేపట్టారు. స్పిన్నింగ్ మిల్‌లో పనిచేసే రామకష్ణ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న యువకులకు జరిమానా

ప్రజాశక్తి-తెనాలిరూరల్

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న యువకులపై కేసు నమోదు చేసి జరిమానా విదించినట్లు ఎస్సై ఆనంద్ శుక్రువరం ఓ ప్రకటనలో తెలిపారు. మే 18న బుర్రిపాలెం రోడ్డులోని ఎఎస్ఎన్ కళాశాల వద్ద బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న తెనాలి టౌన్, ఐతానగర్, బిసి కాలనీ కి సంబంధించి ఐదుగురి యువకులపై బిఎన్ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. శుక్రువారం తెనాలి కోర్టులో న్యాయమూర్తి ముందు హాజరుపరచగా ఒక్కొక్కరికి రెండు వేలు చొప్పున, ఐదుగురికి రూ.10 వేలు జరిమానా విధించినట్లు చెప్పారు.

జూదరులకు జరిమానా

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పేకటరాయుళ్లకు తెనాలి న్యాయస్థానం శుక్రవారం జరిమానా విధించింది. ఇటీవల నందివెలుగు, కొలకలూరు, అంగలకుదురు గ్రామాల్లో బహిరంగంగా పేక ఆడుతున్న 13 మంది పేకాటరాయుళ్ల పట్టుబడ్డారు. కేసులు నమోదుచేసిన తాలూకా పోలీసులు శుక్రవారం తెనాలి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా ఒక్కరికి మూడొందలు చొప్పున మొత్తం రూ 3.9 వేలు జరిమానా విధించినట్లు తెనాలి రూరల్ ఎస్సై ఆనంద్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

నేడు పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఒకటో తేదీ ఆదివారం వస్తున్న నేపథ్యంలో జూన్‌నెల సామాజిక పింఛన్లను శనివారమే పంపిణీ చేయాలని అధికారులు, సిబ్బందిని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. నూరు శాతం పింఛన్లు అందేలా మున్సిపల్ కార్యాలయాల పరిధిలో కమిషనర్లు, మండలాల పరిధిలో ఎంపిడిఒలు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

కెవి, ఆటోనగర్‌కు స్థలం చూడండి

ఆర్‌డిఒకు ఎమ్మెల్యే అరవిందబాబు వినతి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో ఆటో నగర్, కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు స్థల సేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రెవెన్యూ అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు సూచించారు. ఈ మేరకు ఆర్డీవో కె.మధులతను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఆర్డీవో కార్యాలయంలో జరుగుతున్న మరమ్మతు పనులను పరిశీలించారు. వర్షాకాలం దృష్ట్యా పనులను వేగవంతం చేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో నరసరావుపేటలో ఆటో నగర్ ఏర్పాటుపై నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చిన విషయం గుర్తు చేశారు. దీనిలో భాగంగా ప్రభుత్వ స్థలాన్ని చూడాలని ఆర్డీవోను కోరారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు కొట్టా కిరణ్, ఇతర నాయకులున్నారు.

సిడిపిఒ కోసం డబ్బుల వసూళ్లపై విచారణ

ప్రజాశక్తి-ఈపూరు : మేడం (సిడిపిఒ) బదిలీపై వెళుతున్న సందర్భంగా ప్రాజెక్టు పరిధిలో మే నెలలో డబ్బులను ఒక్కొక్కరు రూ.వెయ్యి చొప్పున 30వ తేదీన ప్రాజెక్టు మీటింగుకు వచ్చేటప్పుడు కచ్చితంగా తేవాలని, లేవు.. అందలేదు.. అని చెప్పొద్దంటూ అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలను ఉద్దేశించి ఓ కార్యకర్త ఫోన్‌లో మాట్లాడిన ఆడియో సోషల్ మీడియాలో దర్శనమిచ్చింది. దీనిపై ఐసిడిఎస్ పీడీ ఎం.ఉమాదేవి విచారణ చేపట్టారు. ఈపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టును శుక్రవారం సందర్శించి వివరాలు సేకరించారు. బొల్లాపల్లి, ఈపూరు మండలాల అంగన్వాడి కార్యకర్తల వద్దనుండి వ్యక్తిగతంగా లిఖితపూర్వక వివరాలు తీసుకున్నారు. అనంతరం అంగన్వాడి కార్యకర్తలను ఒక్కొక్కరిగా పిలిచి విచారించారు.

రహదార్లపై గోతులతో ప్రమాదాలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట : పట్టణంలో రోడ్లు గోతుల మయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ కౌన్సిల్‌లో టిడిపి మాజీ ఫ్లోర్ లీడర్ షేక్ జమాల్ బాష విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదవుతున్నా రోడ్ల దుస్థితిపై మున్సిపల్ అధికారులు దృష్టి పెట్టకపోవడం విచారకరమన్నారు. కొంత మంది అనుమతులు లేకుండానే మున్సిపల్ కుళాయిల మరమ్మతుల కోసం గోతులు తీసి వదిలేస్తున్నారని, అండర్ కేబుల్ వ్యవస్థ కోసం ప్రైవేటు సంస్థలు రోడ్లను తవ్వినా పూడ్చడం లేదని అన్నారు. ఈ గుంతల వల్ల ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని చెప్పారు. ప్రస్తుతం వానల వల్ల గుంతల్లో నీరు చేరి రాకపోకల సందర్భంలో మరిన్ని ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతోందని అన్నారు. మున్సిపల్ అధికారలు ఏ పని చేసినా మూన్నాళ్ల ముచ్చటే అవుతోందని, ప్లాస్టిక్ నిషేధం, రోడ్ల విస్తరణ ఇందుకు ఉదాహరణన ఎద్దేవ చేశారు. ఈ అంశాలపై కౌన్సిలర్లు సమావేశాల్లో ప్రస్తావించి ఒత్తిడి తేవాలని సూచించారు.

రేపటి నుండి రేషన్ షాపుల వద్దే సరుకుల పంపిణీ

నివాస స్థలాల కోసం దరఖాస్తు చేసుకోండి : తహశీల్దార్

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్లలో డీలర్లతో మాట్లాడుతున్న తహశీల్దార్ కిరణ్‌కుమార్

ప్రభుత్వం అందించే రేషన్ సరుకులను కార్డుదారులు ఇకపై రేషన్ షాపుల వద్దకెళ్లి తీసుకోవాలని తహశీల్దార్ కిరణ్ కుమార్ అన్నారు. రేషన్ డీలర్లతో తన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేషన్ షాపుల వద్ద రేషన్ సరుకుల పంపిణీకి ఏర్పాట్లన్నీ చేశామని, ఇకపై ఎమ్‌డియు వాహనాలు రాబోవని స్పష్టం చేశారు. ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు రేషన్ షాపులు తెరిచి వుంటాయని, లబ్ధిదారులకు ఇబ్బందులేమీ రాకుండా పంపిణీ చేయాలని డీలర్లను ఆదేశించారు. కొత్త రేషన్ కార్డు కోసం, ఇప్పటికే ఉన్న కార్డులో అదనంగా కుటుంబ సభ్యుల యాడింగ్, మరణించిన, వివాహమైన కుటుంబ సభ్యుల తొలగింపు, చేర్పులు, కుటుంబ సభ్యుల విభజన చేయటం, ఆధార్ నమోదు చేయటం, రేషన్ కార్డును ఒకచోట నుండి మరోక చోటికు మార్చుకునే సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించినట్లు తెలిపారు. లబ్ధిదారులందరూ ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. వీటిపై ఏమైనా సందేహాలుంటే తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసి హెల్ప్‌డెస్కును సంప్రదించాలని సూచించారు. నివాస స్థలాలు లేనివారు దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు.

రేషన్ దుకాణాల పరిశీలన

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని అన్ని గ్రామాల్లో రేషన్ దుకాణాలను తహశీల్దార్ భవానీ శంకర్ శుక్రవారం తనిఖీ చేశారు.ఒకటో తేదీ నుండి రేషన్ పంపిణీ సమయంలో ఆయా గ్రామాల్లోని ప్రజాప్రతినిధులను ఆహ్వానించి పండగ వాతావరణంలో రేషన్ పంపిణీ చేయాలన్నారు. ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు దుకాణాలు తెరిచి ఉంచాలన్నారు. డీలర్లు సమయపాలన పాటించాలని, నోటీస్ బోర్డులో ఎప్పటికప్పుడు స్టాక్ పాయింట్ వివరాలను పొందుపరచాలని చెప్పారు. కార్యక్రమంలో డిటి లక్ష్మీ ప్రసాద్, విఆర్వోలు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

ఖరీఫ్‌కు సిద్ధమవుతున్న రైతులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గత 10 రోజుల నుండి వానలు పడుతుండడంతో రైతన్నలు దుక్కులు చేపడుతూ ఖరీఫ్ సాగుకు సన్నద్ధమవుతున్నారు. ఇటీవల వర్షానికి దాదాపు పొలాలు పదునెక్కాయి. సేంద్రియ ఎరువులు పొలాలకు తోలుకుంటూ, పిచ్చిమొక్కలు తొలగిస్తూ దుక్కులతోపాటు విత్తనాలు సేకరణలో నిమగ్నమయ్యారు. వరి సాగు చేసే రైతులు పచ్చిరొట్ట ఎరువుల సాగుకు సన్నద్ధం అవుతూనే విత్తనాలు రైతులు సిద్ధం చేసుకుని సాగు చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వం రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు ఇచ్చేందుకు ఇప్పటికే ప్రక్రియ పూర్తి చేసింది. జీలుగా, పిలిపెసర, జనుము విత్తనాలను 50 శాతం రాయితీపై ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించింది. పచ్చిరొట్ట విత్తనాలు కావల్సిన వారు రైతు సేవా కేంద్రాలలో సంప్రదించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. జూన్ మొదటి వారంలో రాయితీ విత్తనాలు పంపిణీ చేసే అవకాశం ఉందని వ్యవసాయ అధికారులు తెలుపుతున్నారు. పల్నాడు జిల్లాలో ఖరీఫ్‌లో పల్నాడు జిల్లాలో నాగార్జున సాగర్ కుడి కాలంవ ఆయకట్టు పరిధిలో సాగర్ జలాలతో పాటు బోర్లు, బావులు, చెరువుల ద్వారా మొత్తం 3,85,927 ఎకరాల్లో పంటలు సాగు చేసే అవకాశాలు ఉన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. దీనిలో ప్రధానంగా 96,500 ఎకరాల్లో వరి సాగు చేపట్టే అవకాశాలు ఉన్నాయని ఆయా పంటల సాగుకు అవసరమైన ఎరువులు సిద్ధం చేశారు.

ముప్పాళ్లలో అధ్వానంగా పారిశుధ్యం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండల కేంద్రమైన ముప్పాళ్లలో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. ఇటీవల వానలకు సైడు కాల్వల్లో మురుగు రోడ్లపై ప్రవహించి దుర్వాసన వెదజల్లుతుంది. కనీసం ఫాగింగ్ గానీ, నీటి బావులలో క్లోరినేషన్ గానీ చేసిన దాఖలాలు లేవు. రోజూ ఇళ్ల వద్ద నుంచి సేకరించిన చెత్త వ్యర్థాలను ఊరి చివర రోడ్డు వెంబడి వేసి సాయంత్రానికి తగలబెడుతున్నారు. చెత్తను తగలబెట్టడం వల్ల దాని నుండి వస్తున్న పొగతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా పారిశుధ్య పనులేమీ చేయకుండా చేసినట్లు నిధులు డ్రా చేసుకుంటున్నారని పంచాయతీ పాలకవర్గంపై స్థానికులు ఆరోపిస్తున్నారు.

నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి : ఎమ్మెల్యే జీవీ

- అదనపు తరగతి గదులు, హాస్టల్, ఎస్టీ కాలనీ లే అవుట్‌కు శంకుస్థాపన
- నేడు వినుకొండలో 26 కంపెనీలతో మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి - వినుకొండ

శంకుస్థాపన చేస్తున్న జీవీ ఆంజనేయులు

నూజెండ్లలో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో అదనపు తరగతి గదులు, వసతిగృహ నిర్మాణానికి ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు శుక్రవారం శంకుస్థాపన చేశారు. రూ.1.85 కోట్లతో ఈ భవనాన్ని నిర్మించనున్నారు. కమ్మవారిపాలెం ఎస్టీ కాలనీలో రూ.15 లక్షలతో లేఅవుట్ పనులకు శంకుస్థాపన చేశారు. తరగతి గదుల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వైసిపి పాలనలో ఎస్సీ, ఎస్టీలకు సరిగా ఇళ్లు ఇచ్చిన దాఖలాలు లేవని, ఐదేళ్లలో ఇళ్లు కాలిపోయిన వారికి కూడా కనీసం ఇళ్లు ఇవ్వలేని దుస్థితి చూశామని అన్నారు. ఐదేళ్లలో ఇళ్లు కాలిపోయిన వారికి ప్రాధాన్యమిచ్చి ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఎస్టీల కోసం కాలనీ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని, శివశక్తి ఫౌండేషన్ ద్వారా ఎస్టీ కాలనీలోని పిల్లల ప్రత్యేక బాధ్యత తీసుకుని వారి చదువులను ప్రోత్సహిస్తామని చెప్పారు. డిగ్రీ, పీజీలు చదివే వారికి శివశక్తి ఫౌండేషన్ ద్వారా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

26 కంపెనీలతో మెగా ఉద్యోగ మేళా

జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వినుకొండలో శనివారం మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జీవీ ఆంజనేయులు తెలిపారు. వినుకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి టెక్ మహీంద్రా, డైకిన్, అప్స్‌టెక్ సొల్యూషన్స్, అమర్‌రాజా, ముత్తూట్ ఫైనాన్స్, హీరో మోటో కార్ప్, హెటిరో, అపెక్స్ సొల్యూషన్స్, మెడ్‌ప్లస్, ఎస్‌బీఐ కార్డు సహా 26 సంస్థల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. పది, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, బి-ఫార్మసీ, ఎం-ఫార్మసీ, డిగ్రీ, బీటెక్, పీజీ పూర్తి చేసిన నిరుద్యోగ యువత ఎవరైనా ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు మేళా కొనసాగుతుందని, 18- 40 ఏళ్లలోపు నిరుద్యోగులు బయోడేటా, సర్టిఫికెట్లతో నేరుగా హాజరు కావచ్చని తెలిపారు. ఐటీ, ఫైనాన్స్, పరిశ్రమలు, తయారీ, సాఫ్ట్‌వేర్, రిటైల్ రంగాల్లో ఉద్యోగ అవకశాలు కల్పిస్తారన్నారు. ఎంపికైన వారికి రూ.12 వేల నుంచి రూ.40 వేల వరకు వేతనం లభిస్తుందని అన్నారు. ప్రతి 6 నెలలకోసారి ఉద్యోగ మేళా పెట్టించి నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు.

ఐక్యతే ఆయుధంగా ముందుకు సాగుదాం

- కార్మికుల చెమటతో సిమెంట్ ఫ్యాక్టరీ ఆస్తులు పెరిగాయి
- కార్మికులను మొదట నుండి మోసం చేస్తుంది పాలక పార్టీలే
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య

ఎసిసి కార్మికుల దీక్షలకు మద్దతు తెలిపి దీక్షా శిబిరం వద్ద మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర నాయకులు వి.కృష్ణయ్య, ఆంధ్ర మాల్యాద్రి

ప్రజాశక్తి- తాడేపల్లి

ఐక్యతే ఆయుధంగా ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు ముందుకు సాగాలని, అందుకు అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లన్నీ మద్దతుగా నిలుస్తాయని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య అన్నారు. సిమెంట్ ఫ్యాక్టరీ అక్రమ లాకౌట్‌కు గురై శుక్రవారం నాటికి 32 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కార్మిక కుటుంబాలు పెద్ద ఎత్తున దీక్ష శిబిరం వద్దకు నల్ల బెడ్జిలు ధరించి తరలివచ్చారు. ముందుగా అక్కడున్నా అంబేద్కర్ విగ్రహానికి యూనియన్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. దీక్షలను వి.కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు , కూరపాటి స్టీవెన్ అధ్యక్షతన సభ నిర్వహించారు. కృష్ణయ్య మాట్లాడుతూ గొర్రె కసాయి వాడిని నమ్మినట్లు, పాలక పార్టీలు కల్పిస్తున్న కొన్ని భ్రమలకు కార్మికులు లొంగిపోవద్దని హెచ్చరించారు. వేలంలో ఫ్యాక్టరీ ఆస్తులను రూ.10 కోట్ల 92 లక్షలకు కారు చౌక్‌గా ఎన్ఆర్ఐలు దక్కించుకున్నారని తెలిపారు. కార్మికులకు నష్టపరిహారం చెల్లించిన తర్వాతే భూముల్లోకి వెళ్లే హక్కు కొనుగోలు చేసిన వారికుంటుందని కోర్టులు స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ భూములు విలువ మార్కెట్లో రూ.3000 కోట్ల రూపాయలు ఉంటుందని చెప్పారు. కార్మికులు అడుగుతున్నది కేవలం సుమారు 48 కోట్ల రూపాయలు మాత్రమేనని చెప్పారు. న్యాయమైన కార్మికులకు రావాల్సిన ఈ నష్టపరిహారాన్ని ఇవ్వాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని తెలిపారు. సిమెంట్ ఫ్యాక్టరీ భూముల విషయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకుల ముసుగులో కోట్ల రూపాయలు దోచుకోవటానికి తెర తీశారని విమర్శిం చారు. ఈ వర్గాలే కార్మికులకు అన్యాయం చేయ తలపెట్టేయని ధ్వజమెత్తారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు. 32 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో కోర్టు లు కార్మికులు కనుకూలంగా తీర్పులు విలువరించిన ఇప్పటివరకు అమలకు నోసుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సిపిఎం రాష్ట్ర నాయకులు ఆంధ్ర మాల్యాద్రి మాట్లాడుతూ ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న పోరాటానికి పూర్తి అండదండలు ఇస్తున్నట్లు ప్రకటించారు. కార్మికులకు మద్దతుగా కెవిపిఎస్ తదితర ప్రజా సంఘాలను కూడగడతామని చెప్పారు. సిపిఎం సీనియర్ నాయకులు జన్న శివశంకరరావు మాట్లాడుతూ అనేక ఇబ్బందులు కోరుస్తూ దీక్షలు కొనసాగిస్తున్న సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులను అభినందిం చారు. కార్మికులు పట్టు వదలకుండా గతంలో సాగించిన పోరాటాలను వివరించారు. సిపిఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 32 ఏళ్ల క్రితం యాజమాన్యం కావాలనే అక్రమ లాకౌట్ కంపెనీని గురి చేసిందని దుయ్యబట్టారు. ఏఐటియుసి నాయకులు కంచర్ల కాశయ్య మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాటాల ద్వారానే తమ హక్కులు సాధించుకుందని చెప్పారు. మంత్రి నారా లోకేష్ గతంలో ఇచ్చిన హామీ మేరకు ఈ విషయంలో జోక్యం చేసుకొని సమస్య పరిష్కరించాలని కోరారు. సిపిఎం సీనియర్ నాయకులు దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఒకప్పుడు ఎంతో ఉన్నతంగా బతికిన కార్మికులు, ఫ్యాక్టరీ మూతతో చెట్టుకొకరు పుట్టకొకరు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. సుదీర్ఘకాలంగా దీక్షలు కొనసాగిస్తున్న మహిళా కార్మికలను అభినందించారు. సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు మాట్లాడుతూ పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప స్ఫూర్తితో పోరాడి విజయం సాధిద్దామని పిలుపునిచ్చారు. యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి తాము మంత్రి లోకేష్ నివాసానికి వెళ్తే, దుర్భాషలాడి బయట గెంటేస్తామని వార్నింగ్ ఇచ్చారని చెప్పారు. వైయస్సార్‌టియు నాయకులు ఆర్.శ్రీనివాస రాజు మాట్లాడుతూ భవిష్యత్తులో కార్మికులు చేసే పోరాటాలు తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఏఐఎఫ్టియు (న్యూ) నాయకులు కె.కోటయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 32 సంవత్సరాలు పాటు సుదీర్ఘంగా సాగిన పోరాటం ఏదైనా ఉందంటే అది ఏ సి సి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల పోరాటమేనని స్పష్టం చేశారు. శుక్రవారం దీక్షలో వై. రమాదేవి, ఎన్. కె. ఇమాంబి, జి.మరియమ్మ, శివకుమారి, చారమ్మ, టి.దుర్గ భవాని, కె.మోహన్‌రావు కూర్చున్నారు కార్యక్రమంలో బి.సూర్యప్రకాష్ రావు, వై.సాంబశివరావు, సుభాని, ఆసిఫ్, డి నాగేశ్వరరావు, ఆశీర్వాదం, తుపాకుల నాగేశ్వరరావు, బి.అంకయ్య, ఎన్.దుర్గారావు, కె.మేరీ, కార్మికులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పూడికతీత పనులను పరిశీలిస్తున్న మంత్రి మనోహర్

కాల్వల పనులు పరిశీలించి మంత్రి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పట్టణ పరిశుభ్రతలో భాగంగా జరుగుతున్న మురుగు కాల్వలు పనులను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రూ.40 లక్షల మున్సిపల్ నిధులతో కాల్వల నిర్వహణ, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. స్థానిక గురవయ్య కాలనీలో ఆధునీకరిస్తున్న మురుగు కాల్వల, నిర్వహణ పూడికతీత పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. జంపని కాల్వల్లో మురుగు నీరు దిగువకు పారుదల అయ్యేలా ఐదు లక్షల నిధులతో పూడికతీత పనులు చేపట్టినట్లు తెలిపారు. పైపు లైన్లు మరమ్మత్తులను చేపట్టి రెండు పూటలా తాగు నీరు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణ పౌరులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తెనాలి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దనున్నట్లు మనోహర్ చెప్పారు. కార్యక్రమంలో తెనాలి మున్సిపల్ చైర్ పర్సన్ తాడిపోయిన రాధిక, సబ్ కలెక్టర్ వి సంజన సింహ, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, జనసేన నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అంబటి రాంబాబు

4 నుంచి వెన్నుపోటు దినోత్సవాలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

కూటమి ప్రభుత్వం మోసం చేసిన విధానంపై ఈనెల 4 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వెన్నుపోటు దినోత్సవాలను నిర్వహిస్తున్నామని వైసిపి నాయకులు తెలిపారు. శుక్రవారం మంగళగిరి వైసిపి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, గుంటూరు పార్లమెంటరీ పరిశీలకులు పోతిన మహేష్, నియోజకవర్గ ఇన్‌చార్జి దొంతిరెడ్డి వేమారెడ్డి, స్టేట్ పార్టీ కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, నియోజకవర్గ సమన్వయకర్తలు అంబటి మురళీకృష్ణ, డైమండ్ బాబు, బలసాని కిరణ్ కుమార్, షేక్ నూరి ఫాతిమా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతు రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఈ కార్యక్రమం 175 జిల్లాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కూటమి ప్రభుత్వం వల్ల ఏ ఒక్కరికి ఉపయోగ లేదని ప్రజల్లో వ్యతిరేకత ఉందని నమ్మించి మోసం చేశారని ప్రజలు ఈసారి కూటమి ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా చేస్తారని నాలుగో తారీఖు జరగబోయే వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

2, 3వ తేదీల్లో లాసెట్ శిక్షణ తరగతులు

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ మరియు ధర్మపీఠం సంయుక్తంగా లా సెట్ పరీక్ష రాస్తున్న విద్యార్థులకు, జూన్ 2, 3వ తేదీల్లో జాగర్లమూడి చంద్రమౌళి న్యాయ కళాశాలలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఐలు విద్యార్థి విభాగం ఒక ప్రకటనలో తెలిపింది. లా సెట్ పరీక్ష రాయబోతున్న విద్యార్థులు అందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఐలు విద్యార్థి విభాగం తెలిపింది. రెండు రోజులపాటు మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇతర వివరాల కోసం విద్యార్థి విభాగం జిల్లా కన్వీనర్ కె.పుల్లారావు 8555823318ను సంప్రదించాలని పేర్కొన్నది.

సిఆర్‌డిఎ అదనపు కమిషనర్‌కు అర్జీ ఇస్తున్న ఎం.రవి

వేతనాలు పెంపును పరిశీలిస్తున్నాం

సిఆర్‌డిఎ అదనపు కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్ చంద్

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని గ్రామాల్లోని పారిశుధ్య కార్మికుల వేతనాలు పెంపు అంశాన్ని పరిశీలిస్తున్నామని సిఆర్‌డిఎ అదనపు కమీషనర్ జి.సూర్య సాయి ప్రవీణ్‌చంద్ చెప్పారు. కార్మికుల జీతాలు పెంచాలని రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం, సిఐటియు నాయకులు ఎం.రవి, పేరం బాబురావు, కార్మికులు అర్జీ అందజేయగా అదనపు కమిషనర్ సానుకూలంగా స్పందించారు. కార్మికులకు రూ.15 వేలకు జీతం పెంపుతో పాటు అమరావతి సామాజిక ఫించన్ పునరుద్ధరణ అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. రాజధాని అమరావతిలోని తుళ్లూరు సిఆర్‌డిఎ ప్రాంతీయ కార్యాలయంలో రైతులు,రైతు కూలీలు తదితరుల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. రైతులు అందజేసిన అర్జీలపై ప్రభుత్వ ఆదేశానుసారం చర్యలు తీసుకుంటామని అర్జీదారులకు చెప్పారు. సమస్యలు పరిష్కరించటంలో అలసత్వం వద్దని అధికారులకు అదనపు కమీషనర్ సూచించారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే గ్రీవెన్స్ డేను రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. గ్రీవెన్స్ డేలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జి రవీందర్,బి సాయి శ్రీనివాస నాయక్, ఎం శేషిరెడ్డి, కె ఎస్ భాగ్యరేఖ,పి పద్మావతి, ఎజి చిన్ని కృష్ణ, కె.స్వర్ణమేరీ, జి.భీమారావు, జిఆర్ఎం నోడల్ అధికారి పి.జయశ్రీ, సిఆర్‌డిఎ డిసిడివో బొర్రా శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్ (సర్వే) జి.పాండురంగారావు, రామకృష్ణన్, తహశీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని పారిశుద్ధ్య కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - తుళ్లూరు

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాజధాని ఏరియా పారిశుద్ధ్య కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం తుళ్లూరు సిఆర్‌డిఎ కార్యాలయం వద్ద శుక్రవారం పారిశుధ్య కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఆర్‌డిఎ అడిషనల్ కమిషనర్ సాయి సూర్య ప్రవీణ్‌చంద్‌కు రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం.రవి, కార్మికులు అర్జీ అందజేశారు. ధర్నాను ఉద్దేశించి రవి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు రూ.21 వేలు జీతం ఇవ్వాలని, ఆప్కాసులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. తొమిదేళ్లనుండి రాజధానిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల జీతం గొర్రె తోక బెత్తెడు చందంగా ఉందన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికుల జీతాలు పెంచరా అని నిలదీశారు. రాజధాని ప్రజలు, పేదలు, కూలీలు, కార్మికుల జీవన పరిస్థితులు మెరుగుపరచకుండా రాజధానిని ఎలా అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. నిత్యం వీఐపీలు తిరిగే రాజధాని అమరావతిలో గతంలో 425 మంది పారిశుధ్య కార్మికులు పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తే, ప్రస్తుతం మంగళగిరి మండలంలోని మూడు గ్రామాలతో కలిపి, తుళ్లూరు మండలంలోని గ్రామాలలో పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్నది కేవలం 170 మంది మాత్రమేనని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో మరో దశ పోరాటానికి కార్మికులు సిద్ధమవుతున్నారని అన్నారు. కార్యక్రమంలో రాజధాని ఏరియా పారిశుద్ధ్య కార్మిక సంఘం నాయకులు ఎల్ సుఖవేణి, ఎన్ వీర లంకమ్మ, టి.బుజ్జి, ఎన్ దుర్గా,ఎం శేషయ్య,ఎన్ వెంకటరమణ, ఎ.జోజి, అంకాలరాజు, జె .తిరుపతమ్మ, దుర్గ, మాలతి, కె.మరియదాసు, పి.రత్న కుమారి, గురవమ్మ, ఎ.మార్తమ్మ, సిఐటియు నాయకులు పేరం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులు

ఈ -5 రోడ్డు బాధితుల ఆందోళన

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలో ఈ - 5 రోడ్డు నిర్మాణం కారణంగా ఇళ్ళు, స్థలాలు కోల్పోతున్నామని, తమ గోడు వినాలని తుళ్లూరు గ్రామస్తులు కొందరు సిఆర్‌డిఎ ప్రాంతీయ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. శుక్రవారం గ్రీవెన్స్ డేను పురస్కరించుకుని తమ సమస్యల పరిష్కారం పై అధికారులను కలిసేందుకు కార్యాలయంకు వచ్చారు.రాజధానిలో ఈ - 5 రోడ్డు నిర్మాణం వల్ల ఇళ్ళు, స్థలాలు కోల్పోతున్నామని, తమకు న్యాయం చేయాలని కోరేందుకు అదనపు కమిషనర్ జి.సూర్య సాయి ప్రవీణ్ చంద్‌ను కలిసేందుకు ప్రయత్నించగా కొందరు అధికారులు అడ్డుకున్నారు. నలుగురు మాత్రమే రావాలని అనడంతో వాగ్వివాదం జరిగింది. తాము బాధితులమని, రోడ్డు నిర్మాణం కారణంగా తమ ఇళ్ల, స్థలాలు కోల్పోతున్నామని, పునరావాసానికి సంబంధించి ప్రభుత్వం నుంచి సరైన స్పష్టత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ బతుకులతో ముడిపడిన ఇళ్ళు, స్థలాలు కోల్పోయే అంశంపై మాట్లాడటానికి వస్తే కొంతమందికే అనుమతి ఉందంటూ పరిమితులు విధిస్తారా.. అని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువుల్లో, ఊరికి దూరంగా అభివృద్ధి జరగని చోట స్థలాలు ఇస్తామంటే కుదరదని బాధితులు స్పష్టం చేశారు. మీ ఇళ్ల దగ్గరకు రేపు వస్తాం.. ఎల్లుండు వస్తాం.. మీ ఇంటి కాగితాలు ఇవ్వాలని అనడం సరైంది కాదని మండిపడ్డారు. మమ్మల్ని అడ్డుకుంటే చావడానికైనా సిద్ధమని అన్నారు. బాధితులకు, అధికారులకు మధ్య వాగ్వివాదం జరిగింది. బాధితుల నిరసనతో అదనపు కమిషనర్ ప్రవీణ్ చంద్ జోక్యం చేసుకున్నారు. బాధితుల నుంచి సమస్యలు స్వయంగా విన్నారు. వీలైనంత త్వరగా పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం పారదర్శకంగా, వ్యవహరించాలని, తగిన న్యాయం చేయాలని బాధితులు విజ్ఞప్తి చేశారు.

ఓబన్న చిత్రం వద్ద నివాళి అర్పిస్తున్న వడ్డెర సంఘం నాయకులు

వడ్డే ఓబన్న విగ్రహం వద్ద నివాళి

ప్రజాశక్తి - వినుకొండ

వడ్డెర సంఘ నాయకులు శుక్రవారం నరసరావుపేట రోడ్డు వద్ద ఉన్న వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజక వర్గం వడ్డే ఓబన్న వడ్డెర సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్ష ఎన్నికలు జూన్ 10వ తారీఖున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బండారు శ్రీనివాసరావు, మరొకరు చల్ల కుమార్ పోటీలో ఉన్నారని చెప్పారు. అధ్యక్ష ఎన్నిక తదుపరి ఐదు మండలాలు, టౌన్ అధ్యక్షుని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. నివాళి అరిర్పంచిన వారిలో పల్లపు వెంకటేశ్వర్లు, బత్తుల నరసింహారావు, దేవల్ల ప్రసాదు, బత్తుల బాలరాజు, మాజీ కౌన్సిలర్ కుంచాల నాగ రాజు, పల్లపు పున్నయ్య, బత్తుల శ్రీనివాసరావు, బత్తుల బాలరాజు, బండారు శ్రీనివాసరావు, బత్తుల వెంకట్రావు, తమ్మి శెట్టి వెంకటస్వామి, బత్తుల సాంబ, శ్రీను, తురక ఏడు కొం డలు, వేముల గోవిందరాజులు, బత్తులశ్రీను, బత్తుల మహం కాళి, కొమరి వెంకట్ రాయుడు, బండారు శివయ్య, తురక రామారావు, బండారు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సునీల్ మృతదేహం వద్ద నివాళి అర్పిస్తున్న టిడిపి నాయకులు

సునీల్ కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని ముస్సాపురం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త కాకిరాల సునీల్(33) శుక్రవారం అనారోగ్యంతో మరణించారు. ఆ కుటుంబానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్ రూ.5వేలు, గ్రామ టిడిపి నాయ కులు దాసరి రాంబాబు రూ.5వేలు అందజేశారు. సునీల్ భౌతిక కాయాన్ని డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ అప్పారావు, మాజీ ఎంపీపీ గల్లా బాబురావు, బెల్లంకొండ రామగోపాలరావు, మద్దినేని సత్యనారాయణ, ముస్సాపురం టిడిపి నాయకులు నివాళులర్పించారు.

దాసరి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న గుమ్మడి కళాపీఠం సభ్యులు

దాసరికి ఘన నివాళి

ప్రజాశక్తి - వినుకొండ

దర్శకేంద్రుడు దాసరి నారాయణరావు వర్ధంతి సందర్భంగా గుమ్మడి కళాపీఠం ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర స్టూడియోలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుమ్మడి మాట్లాడుతూ దాసరి దర్శకత్వం వహించిన అనేక సినిమాలు చరిత్రలో నిలిచిపోతాయనీ, భగ్న ప్రేమికుడిగా మేఘసందేశం చిత్రం, సమాజాన్ని మేల్కొలిపే బొబ్బిలి పులిచిత్రం, సూరిగాడు లాంటి సందేశాత్మకమైన చిత్రాలకు దర్శకత్వం వహించారన్నారు. కార్యక్రమంలో భీమవరం ఏడుకొండలు, మందేపల్లి లక్ష్మీనరసయ్య, ముఖ్యాని వెంకటేశ్వర్లు, దాసరి నాగేశ్వరరావు, ముదికోటి మహేశ్వర రావు, రావిపాటి వీరయ్య, బొంకూరిఅజయ్ పాల్గొన్నారు.

టిడ్కో గృహాలు పరిశీలించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

టిడ్కో లబ్దిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుల్లారావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణ శివారులోని ఎన్టీఆర్‌నగర్, టిడ్కో సముదాయంలో ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్ట్ సంస్థ లబ్దిదారులకు అందించాల్సిన సీలింగ్ ఫ్యాన్ల పంపిణీని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం ప్రారంభించారు. పేదలకు ఇచ్చిన మాటకు కట్టుబడి, వారిని ఒక ఇంటి వారిని చేయాలన్న సదుద్దేశంతో కేంద్ర, రాష్ట ప్రభుత్వాల భాగస్వామ్యంతో 2014- 19లో టీడీపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టిందన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ చంద్రబాబు కట్టించిన ఇళ్లను పేదలకు ఇస్తే, తనకేమి ప్రయోజన మని భావిం చి ఇళ్లను పట్టించుకోలేదన్నారు. ఇళ్ల నిర్మాణ పనులు చేసిన కాంట్రాక్టర్లకు వైసీపీ ప్రభుత్వం డబ్బులు చెల్లించక పోవడంతో వారు చేస్తున్న పనులు కూడా ఆపేశారన్నారు. కాలనీవాసులు పుల్లారావు దృష్టికి పలు సమస్యలు తెచ్చారు వాటిలో వీధిదీపాలు వెలగడంలేదని, రోడ్ల మరమ్మతులు చేయాలని, రోడ్లపక్కన ఉన్న పిచ్చిమొక్కల్ని తొలగించాలని టిడ్కో లబ్దిదారులు తెలియచేశారు. స్పందించిన ప్రత్తిపాటి అధికారులతో మాట్లాడి త్వరితగతిన సమస్యల్ని పరిష్క రించాలని ఆదేశించారు. ఇళ్లలో నివాసముండే వారికి ఏ ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, టీడీపీ నాయకులు షేక్ టిడీపీ కరిముల్లా, నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మధన్ మోహన్, మద్దుమాల రవి, జంగా సుజాత, జంగా వినాయక రావు, టీడీపీ నాయకులు ఉన్నారు.

ప్రభుత్వాసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగించాలి

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న ప్రసూన

ప్రజాశక్తి-ఈపూరు

మెరుగైన వైద్య సేవలు అందించడం ద్వారా ప్రభుత్వాసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని పల్నాడు జిల్లా డిసిహెచ్ఎస్ ఎం.ప్రసూన అన్నారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది హాజరు రిజిస్టరును, ఎక్సరే పరీక్ష కేంద్రాన్ని, మందులను ఆమె పరిశీలించారు. వైద్యులు, వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఎక్కువ మందికి వైద్యం అందేలా చూడాలన్నారు. రోగుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యుల కొరతను అధిగమించేందుకు డిప్యూటేషన్‌పై గైనకాలజిస్ట్, మత్తు వైద్యులను వారానికి రెండు రోజులు ఈపురుకు కేటాయించామని తెలిపారు. వైద్యుల భర్తీ ప్రక్రియ జరుగుతుందని త్వరలోనే అన్ని ఖాళీలు భర్తీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ హేమలత పాల్గొన్నారు.

తెనాలిలో పోలీసుల చర్యను నిరసిస్తూ న్యాయవాదుల ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

తెనాలిలో పోలీసులు చేబ్రోలు జాన్ విక్టర్ అనే న్యాయవాదిని, దోమ రమేష్‌బాబు, షేక్.బాబూలాల్ అలియాస్ కరిముల్లాను బహిరంగంగా తీవ్రంగా కాళ్లపై లాఠీలతో కొట్టి, కర్కశంగా హింసించి, కేసు నమోదు చేసి, మూడ్రోజులు అక్రమంగా పోలీసు స్టేషన్‌లో నిర్బంధించటాన్ని ఖండిస్తూ ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ (ఐలా) ఆధ్వర్యంలో జిల్లా కోర్టు నుండి కలెక్టరేట్ వరకూ ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్‌కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో ఐలా రాష్ట్ర అధ్యక్షులు జి.శాంత కుమార్, రాష్ట్ర నాయకులు గుంటి సురేష్‌బాబు, గుంటూరు బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది మదిర నాగేశ్వరరావు, తోడేటి సందీప్ మాట్లాడుతూ తెనాలి 2వ పట్టణ, 3వ పట్టణ సిఐలపై సస్పెండ్ చేయాలని కోరారు. బాధ్యతారాహిత్యంగా పోలీసుల హింసకు మద్దతు పలికిన ఎస్పీ సతీష్‌కుమార్‌ను తక్షణమే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐలా జిల్లా అధ్యక్షులు ఎంఈ గీతావాణి, నగర అధ్యక్షులు మొగల్‌కాలేషాబేగ్, నాయకులు జి.విజయరాజ్‌కుమార్, కూరపాటి మాణిక్య రావు, టి.ఆనంద్ శ్రీనివాసరావు, కట్టా నరసింహా పాల్గొన్నారు.

జవాన్ పఠాన్ గౌస్‌కు సన్మానం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

'ఆపరేషన్ సింధూర్' యుద్ధంలో పాల్గొని విజయం సాధించిన నరసరావుపేటకు బీఎస్ఎఫ్ జవాన్ పఠాన్ గౌస్‌ను నరసరావుపేటలోని పెన్షనర్ల సంఘ భవనంలో ఘన సన్మానం చేశారు. పల్నాడు జిల్లా ప్రభుత్వ పెన్షనర్ల సంఘం పెద్దలు జవాన్ పఠాన్ గౌస్‌తో ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం నాయకులు, విశ్రాంత ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశ రక్షణలో జవాన్లు అందిస్తున్న సేవలను పెన్షనర్లు కొనియాడారు.

మాట్లాడుతున్న పెన్షనర్ల సంఘం నాయకులు

గందరగోళం మధ్య ముగిసిన కౌన్సిల్ సమావేశం

కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ లక్ష్మితులసి, సభ్యులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

మున్సిపల్ చైర్మన్ చల్లంచెర్ల లక్ష్మి తులసి అధ్యక్షత శుక్ర వారం ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం తీవ్ర గందరగోళం మధ్య ముగిసింది. సభ ప్రారంభమై అజెండాలోని అంశాలను ప్రవేశపెట్టిన అనంతరం కౌన్సిల్ సభ్యులు పలు అంశాలపై చర్చ లేవనెత్తుతుండగా ఉన్న ఫళంగా కౌన్సిల్ సమావేశం ముగిసిందన్నట్లు చైర్మన్ ప్రకటించి బెల్ మోగించారు. దీనిపై సభ్యుల్లో గందరగోళం నెలకొంది. ఈ పరిణామలపై ప్రతిపక్షానికి చెందిన వైస్‌చైర్మన్ కోటేశ్వరావునాయక్, పలు వురు సభ్యులు ప్రశ్నించటంతో సభను మరల ప్రారంభిం చారు. వైసీపీకి చెందిన సభ్యులు అజెండా అంశాలపై చర్చ జరుగుతుండగా కౌన్సిల్ సమావేశాన్ని ఎలా ముగిస్తారని ప్రశ్నిస్తుండగా సమావేశం ముగిసిందని చైర్మన్ మళ్లీ ప్రకటించటంతో సభ్యులు కౌన్సిల్ హాల్ నుండి బయటకు వెళ్లారు. కాగా వైసీపీ సభ్యులు సమావేశం అర్ధాంతరంగా ముగిసిందని చర్చించుకుంటుండగా మరో వైపు అజెండా ఆమోదమైనట్లు కమిషనర్ ఎన్ ఆనంద్ కుమార్ తెలిపారు.

బాలికాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి-ఈపూరు

మాట్లాడుతున్న పీడీ ఉమాదేవి

మహిళ శిశు సంక్షేమ శాఖ పర్యవేక్షణలో బాలిక అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పల్నాడు జిల్లా పిడి ఎం.ఉమాదేవి అన్నారు. పల్నాడు జిల్లాలో తొమ్మిది ఐసిడిఎస్ ప్రాజెక్టులు ఉన్నాయన్నారు. 2031 అంగన్వాడి కేంద్రాలు నడుస్తున్నాయన్నారు. పిల్లలకు సీజనల్ వ్యాధులు దరిచేరకుండా అంగన్వాడి కేంద్రాలలో పరిశుభ్రత పాటించేలా పలు సూచనలు చేశామన్నారు.కిశోర వికాసం కార్యక్రమం ద్వారా యుక్త వయసు బాలికలకు పౌష్టికాహా రం, విద్యాభివృద్ధి, బాల్య వివాహలపై అవగాహన సమా వేశాలు నిర్వహించడంతోపాటు నియంత్రణకు కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. అనాథ పిల్లలకు, వివిధ అంశాలలో బాధితులుగా మిగిలిన బాలికలకు కాలేజీ ఎట్ హోమ్, చిల్డ్రన్ హోమ్, శిశు గృహ ద్వారా రక్షణ కల్పించి విద్యను అందిస్తున్నామన్నారు. గుంటూరు, నంబూరు, తెనాలి లోని శక్తి నివాస్ కేంద్రాలలో బాలికలు స్వయం ఉపాధి పొందేలా శిక్షణ ఇవ్వడంతో వారు వివిధ చోట్ల ఉపాధి అవకాశాలు పొందారని తెలిపారు.

అడివెమ్మకు సుఖ ప్రసవం చేసిన 108 సిబ్బంది

అర్ధరాత్రి అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

ప్రజాశక్తి - నాదెండ్ల

మండలంలోని ఎండుగంపాలెం గ్రామానికి చెందిన కాలవ గట్టుమీద నివసించే ఎండేటి భద్రయ్య భార్య అడివెమ్మకు అర్ధరాత్రి ప్రసవనొప్పులు రావడంతో ఎడ్లపాడు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. 108 సిబ్బంది గ్రామానికి చేరుకొని ఆమెను పరీక్షించి అంబులెన్స్‌లో ఎక్కించుకొని కొంచెం దూరం వెళ్లాక నొప్పులు అధికమయ్యాయి. అంబులెన్స్‌ని రోడ్డు పక్కన ఆపి ఆమెకు ఈఎంటీ యడ్ల శోభన్ బాబు, పైలట్ ఎస్.కె. అల్లాబక్షు ప్రసవం చేశారు. గ్రామానికి చెందిన ఆశ వర్కర్ బిందు కూడా ఉన్నారు. తొలి కాన్పులో పండంటి మగ బిడ్డ జన్మించడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. సుఖ ప్రసవం చేసినందుకు 108 సిబ్బందికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు. వీరిని నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పల్నాడు జిల్లా 108 మేనేజర్ యస్. సుబ్బారావు సిబ్బందిని అభినందించారు.



కేశవరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న మాచర్ల వాసు

ఘనంగా ఎనుముల కేశవరెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - మాచర్ల

తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకుడు ఎనుముల కేశవరెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఎనుముల కేశవరెడ్డి పాల్గొన్నారు. నెహ్రూనగర్ టిడిపి కార్యాలయం, బస్టాండ్ సెంటర్, రింగ్‌రోడ్డు సెంటర్, పిడబ్ల్యూడీ కాలనీలో కేక్ కట్ చేశారు. దుర్గి మండలం ఆత్మకూరు కాశినాయన వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలకు తాను ఎల్లప్పుడు అండగా వుంటానని చెప్పారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో పలువురు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిప్పర్ల బజార్లో ఫ్రైడే . డ్రై డే కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్

'ఫ్రైడే - డ్రై డే'తో వ్యాధులు దూరం

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రతి "శుక్రవారం డ్రై డే" ను పాటించడం ద్వారా విష జ్వరాలు, వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని నగరపాలక సంస్థ కమిషనర్ అలీం బాషా తెలిపారు. మంగళగిరి పట్టణంలోని టిప్పర్ల బజార్లో శుక్రవారం నిర్వహించిన ఫ్రైడే. డ్రై డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించాలని కోరారు. ప్రజలు వారంలో శుక్రవారం డ్రైడే పాటిస్తూ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి అన్నారు.అలాగే తాగిన వాటర్ బాటిల్స్, టెంకాయ చిప్పలు, వినియోగించని ఫ్రిజ్, వాషింగ్ మెషీన్, టైర్లు వంటివి ఇంటి పరిసరాల్లో ఉండకుండా, అందులో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి రోజూ కాచిన నీరు తాగడం మంచిది అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శకుంతల, జిల్లా మలేరియా అధికారి, ఎంపిహెచ్ఎస్ కె.వి.శ్రీనివాసరావు, ఏ.ఎమ్.ఓ. రాజు నాయక్, ఎంపిహెచ్ఈఓ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - తెనాలి

పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ తెనాలి (పాట్) నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం స్థానిక మారీసు పేట రాక్ గాస్పెల్ చర్చ్‌లో జరిగింది. తొలుత అసోసియేషన్ సభ్యులు సమావేశమై పలు అంశాలపై చర్చించారు. అనంతరం పాస్టర్స్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ బిషప్ డాక్టర్. జాన్ పాల్ పినపాటి అధ్యక్షతన పాట్ నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ కత్తెర సురేష్ కుమార్, అధ్యక్షులుగా బిషప్ పాముల పరంజ్యోతి, ఉపాధ్యక్షులుగా బిషప్ సాధు థామస్ జూనియర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రెవరెంట్ విక్టర్ పాల్, రెవరెండ్ సువర్ణ రాజు, రెవరెండ్ మల్లవరపు విజయ్ కుమార్, రెవరెండ్ విలియం కెరీ, పాస్టర్లు షడ్రక్, షాలెం, సురేష్, ఐజక్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి- తాడేపల్లి

సీతానగరంలో శుక్రవారం సాయంత్రం తాడేపల్లి సిఐ బత్తుల కళ్యాణ్ రాజు తన సిబ్బందితో వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే భారీ పెనాల్టీతోపాటు కోర్టుకు హాజరుపెడతామని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని పెద్దలకు సూచించారు. గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా వాహనాలు వదిలేస్తే, నాలుగు రోజులుగా వాహనం అక్కడే ఉంటే వెంటనే పోలీసులు దీష్టికి తేవాలని చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఐ జె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

4న మెగా యోగాడేకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగర పాలక సంస్థ ఆద్వర్యంలో జూన్ 4వ తేదీన స్థానిక ఎన్‌టిఆర్ మున్సిపల్ స్లేడియంలో నిర్వహించనున్న మెగా యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర కోరారు. శుక్రవారం కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి మున్సిపల్ స్టేడియంలో యోగాడే ఏర్పాట్లు పరిశీలించారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన యోగామంత్ కార్యక్రమంలో భాగంగా ఈ మెగా యోగాడే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ యోగాడేలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్, సిటీ ప్లానర్ రాంబాబు, ఈ.ఈ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గర్భాశయ క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి - పెదకాకాని

మాట్లాడుతున్న రాష్ట్ర మహిళా కమిటీ చైర్ పర్సన్ రాయపాటి శైలజ

గర్భాశ క్యాన్సర్ పట్ల ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి అరుణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామంలో సిబార్ దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో గర్భాశయ వ్యాధి నివారణకు హెచ్.పి.వి. వ్యాక్సిన్ ఉచిత శిబిరాన్ని ఆమె గుంటూరులో ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ నవీన మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్ కారకాలు, నివారణలో వ్యాక్సిన్ యొక్క పాత్రను వివరించారు. తదనంతరం కళాశాల డీన్ డాక్టర్ ఎల్.కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ రేవతి ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించినందుకు అభినందించారు. ఖరీదైన ఈ వ్యాక్సిన్‌ను ఉచితంగా అందించినందుకు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. రాయపాటి శైలజ మాట్లాడుతూ వివిధ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు సిబార్‌ను అభినందించారు. మహిళలందరు గర్భాశయ క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ తప్పకుండా తీసుకోవాలని సూచించారు. శిబిరంలో వంద మందికి ఉచితంగా వ్యాక్సిన్‌ను వేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ కఅష్ణమోహన్, జాతీయ దంత వైద్య మండలి సభ్యురాలు డాక్టర్ పి.రేవతి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.రమణారెడ్డి, ఇతర బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

బాలల హక్కుల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

మాట్లాడుతున్న డిప్యూటీ ఎంపీడీవో కె.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - పెదకాకాని

బాలల హక్కుల చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పెదకాకానికి మండల డిప్యూటీ ఎంపీడీవో కె.శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో బాల్య వివాహాలు బాల కార్మికులు ఫోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ రావు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరించే నేరమని అదేవిధంగా చదువుకునే పిల్లలను పనులు చేర్పించడం కూడా నేరంగా పరిగణించబడుతుందని అన్నారు. చైల్డ్ రైట్ అడ్వకసి ఫౌండేషన్ జిల్లా సమన్వయకర్త కె.సమీర్ కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చేస్తే చట్టప్రకారం రెండు సంవత్సరములు జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఎస్.వెంకటరమణ, సూపర్వైజర్ అలివేలు మంగ, కమ్యూనిటీ సోషల్ వర్కర్ అరుణ కుమారి పంచాయతీ కార్యదర్శులు మహిళా పోలీసులు అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పశువులను వధిస్తే చట్టపరమైన చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి - మంగళగిరి

బక్రీద్ పండగ సందర్భంగా పట్టణంలో ఆవులు, లేగ దూడలు, పాలిచ్చే గేదెలు, ఇతర నిషిద్ధ పశువులను వధించరాదని కమిషనర్ ఎస్.ఆలీం భాష అన్నారు. కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బక్రీద్ పండగ సందర్భంగా అందరూ కబేళాధారులు తప్పక పాటించాలని కోరారు. జంతు హింస నివారణ చట్టాల ఉల్లంఘన జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ అందుకు భిన్నముగా వ్యవహరించిన వారిపై 1960 చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాసరావు, మంగళగిరి మండల తహశీల్దార్ దినేష్ రాఘవేంద్ర, తాడేపల్లి మండల తహశీల్దార్ డి.సీతారామయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన కాల్వల మరమ్మతు పనులు

పజాశక్తి - దుగ్గిరాల

మండలంలో యుద్ధప్రాతిపదికన కాలువల మరమ్మతు పనులు చేపట్టినట్లు డీఈఆర్ శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. జల వనరుల శాఖ దుగ్గిరాల సెక్షన్ పరిధిలో 60 లక్షల రూపాయలతో 18 పనులకు ఆమోదం లభించినట్లు తెలిపారు. ఇప్పటికే ఐదు పనులు ప్రారంభించామని పంట కాలువలకు నీరు విడుదల చేసే నాటికి మొత్తం పనులు పూర్తి చేస్తామని తెలిపారు. పంట కాలువలకు పూడికలు తీయడం, గట్ల ప్రక్క అడ్డంకిగా ఉన్న తూటి కాడ తొలగింపు కాలువ గట్లను ప్రతిష్ట పరచడంతో పాటు నీటిపారుదలకు సమస్యాత్మకంగా ఉన్న షట్టర్లను రిపేరు చేస్తామని తెలిపారు. ఈమని కాలువ మోరంపూడి కాలువల మరమ్మతు పనులు ఇప్పటికే పూర్తయ్యాయన్నారు.

కెఎల్‌యులో డిజిటల్ & ఏఐ ఎక్సలెన్స్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

సెంటర్‌ను ప్రారంభిస్తున్న శ్రీకాంత్ నాదెళ్ల

కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో కెఫిన్ టెక్నాలజీస్ అనుబంధ సంస్థ వెబైల్ యాప్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సెంటర్ ఆఫ్ డిజిటల్ అండ్ ఏఐ ఎక్సలెన్స్ (సిఒడిఇ)ను శుక్రవారం ప్రారంభించారు. ఈ భాగస్వామ్యంతో విద్యార్థులకు ఎఐ, డిజిటల్ టెక్నాలజీలపై ప్రత్యక్ష పరిశ్రమ అనుభవం లభించనుంది. ఇది విద్యా మరియు పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడంలో కీలకమైన ముందడుగు అని వెబైల్ యాప్స్ సీఈఓ నజీష్ మీర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సిఒడిఇ కేంద్రం ద్వారా విజయవాడను డిజిటల్ & ఎఐ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. కెఫిన్ టెక్నాలజీ గ్రూప్ సీఈఓ శ్రీకాంత్ నాదెళ్ల మాట్లాడుతూ విద్యార్థులకు పరిశ్రమ-రహిత శిక్షణ ఇవ్వడం ద్వారా సంస్థ వాటాదారులకు దీర్ఘకాలిక విలువను అందించగల మోడల్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఛైర్మన్ ఎమ్.వి. నాయర్, జనరల్ అట్లాంటిక్ ఆపరేటింగ్ పార్ట్నర్ శ్రీనివాస్ పెద్దాడ, కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ శ్రీకాంత్ నాదెళ్ల , వెబైల్ యాప్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ నజీష్ మీర్ , కెఎల్ వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి. పార్థ సారథి వర్మ, ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ కె. రాజశేఖర రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సుమన్, కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ సీటీఓ వెంకట గిరి వోంకయల, చీఫ్ పీపుల్ ఆఫీసర్ సుజయ్ పుత్రాన్ , వెబైల్ యాప్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ భరత్ వైఎన్‌వీ తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

ప్రజాశక్తి- తాడేపల్లి

అంతర్జాతీయ యోగాదినోత్సవ ప్రచారకార్యక్రమంలో భాగంగా మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో తాడేపల్లి మహానాడులోని మానససరోవరం పిరమిడ్ ధ్యాన కేంద్రంలో శుక్రవారం యోగా కాంపిటీషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక మైన యోగాసనాలను ప్రదర్శించినవారికి కమిషనర్ అలీమ్ భాషా, అడిషనల్ కమిషనర్ శకుంతల చేతులమీదగా బహుమతులు అందజేశారు. యోగాంధ్ర కార్యక్రామాల నిర్వహణకు కృషి చేసిన విజయశ్రీసాంస్కృతిక సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, యోగా మాస్టర్ బండారు నరసింహారావును అధికారులు ప్రశంసించారు. రచయిత, దర్శకుడు గాదె నాగభూషణంను కమిషనర్ అలీంభాషా, అడిషనల్ కమిషనర్ శకుంతల ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మురళి, ధ్యానగురువు కళ్ళం రామిరెడ్డి, యోగా గురువులు ఆత్మకూరు కొండయ్య, బండారు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే గడ్డర్‌ను ఢీకొన్న భారీ వాహనం

ప్రజాశక్తి- తాడేపల్లి



సీతానగరం రైల్వేట్రాక్ అండర్ పాసు వద్ద భారీ వాహనాలు రాకపోకలు నిషేధానికి ఏర్పాటు చేసిన రైల్వే గడ్డర్ ను శుక్రవారం భారీ వాహనం ఢీకొంది. డ్రైవర్ కు సరైన అంచనా లేకపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తుంది. ఈ సందర్భంగా కొద్దిసేపు అక్కడ ట్రాఫిక్ అంతరా యం ఏర్పడింది.

కాటాలను పరిశీలిస్తున్న తూనికలు కొలతల శాఖ అధికారులు

కాటాలను పరిశీలించిన తూనికలు కొలతల శాఖ అధికారులు

ప్రజాశక్తి - దుగ్గిరాల

జూన్ ఒకటో తేదీ నుండి డీలర్ల ద్వారా రేషన్ అందించనున్నందున శుక్రవారం జిల్లా తూనికలు కొలతల ఇన్‌స్పెక్టర్ జి.ఎస్. సునీల్‌రాజు ఆధ్వర్యంలో కాటాలు పరిశీలించారు. మండల వ్యాప్తంగా ఉన్న 34 మంది రేషన్ డీలర్లు తమ కాటాలను మండల కేంద్రం దుగ్గిరాలకు తీసుకొచ్చారు. నాలుగు సంవత్సరాలు క్రితం అప్పటి ప్రభుత్వం వాహనాల ద్వారా రేషన్ సరఫరా చేయటంతో డీలర్ల వద్ద ఉన్న ఎలక్ట్రానిక్ కాటాలు చాలా వరకు మరుగున పడ్డాయి. దీనితో సివిల్ సప్లయి కమిషనర్ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా కాటాల పరిశీలనలో భాగంగా జిల్లా వ్యాప్తంగా కాటాల నాణ్యతను పరిశీలిస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

న్యాయం చేయాలని తహాశీల్దారుకు వినతి

ప్రజాశక్తి - మంగళగిరి

ఆత్మకూరు గ్రామ పరిధిలో సర్వే నంబర్ 407లో గతంలో పేదలకు 17 సెంట్లు భూమి చొప్పున పట్టా, పాస్ పుస్తకాలు ఇచ్చారని వారికి న్యాయం చేయాలి సిపిఎం సీనియర్ నాయకులు ఎం.పకీరియా శుక్రవారం తహాశీల్దా ర్‌కు వినతి పత్రం అందజేశారు. 70 ఎకరాలు భూమిని పేద ప్రజలకు ఇచ్చారని విన్నవించారు. ప్రస్తుతం అభివృద్ధి పేరుతో తీసుకొని 150 గజాలు చొప్పున పేద పట్టాదారులకు ఇస్తున్నారని ప్రచారం జరుగుతుంది. భూమి తీసుకొని అభివృద్ధి చేసేందుకు అభ్యంతరం లేదని, పేద పట్టాదారు లకు, కొనుక్కున్న వారికి దామాషా పద్ధతి ప్రకారం ఇవ్వాలని విన్నవించారు.

సాంబశివరావుకు మదర్ ఇండియా వరల్డ్ రికార్డు ప్రదానం

ప్రజాశక్తి-గుంటూరు

సాంబశివరావును పురస్కారం అందచేస్తున్న కెఎస్ లక్ష్మణరావు

గుంటూరుకు చెందిన ఆర్టీసి రిటైర్డ్ అధికారి పి.సాంబశివరావు ఉద్యోగ విరమణ తర్వాత కూడా యోగాలో ఉన్న పట్టుదల, ఆసక్తితో ప్రొఫెసర్ స్థాయికి చేరి, వినూత్న కార్యక్రమాలు నిర్వహించటం అభినంద నీయం అని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. సాంబశివరావు యోగాలో అందిస్తున్న సేవలను గుర్తించి మదర్ ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ హైదరా బాద్ బ్రాంచి వారు ప్రత్యేక కార్యక్రమం ద్వారా మదర్ ఇండియా వరల్డ్ రికార్డుతోపాటు, అంతర్జాతీయ పీస్ పురస్కారం అందచేశారు. ఈ కార్యక్రమానికి కెఎస్ లక్ష్మణరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారై మాట్లాడుతూ విశ్రాంతి తీసుకోవాల్సిన వయస్సులో కూడా పలు యోగ కార్యక్రమాలు నిర్వహిస్తూ, యోగాపై అవగాహన కల్పిస్తూ ఎంతోమందికి యోగ శిక్షణ ఇచ్చి ఆరోగ్యం కల్పించటం అభినందనీయం అని కొనియాడారు. కోయంబత్తురుకు చెందిన అనంతరం లక్ష్మణరావు చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. కార్యక్రమంలో మదర్ ఇండియా వరల్డ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ దాసరి. స్వప్న మహేష్, సౌత్ ఇండియా చీఫ్ పత్సాలా సురేష్‌బాబు, ఆర్టీసి రిటైర్డ్ అధికారులు వరల్డ్ రికార్డ్స్ గ్రహీతలు ఎల్.మురళీకృష్ణ, ఈగ.భాస్కర్‌రెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

ఆసియా క్రీడల్లో 400 మీటర్లు రిలే పరుగులో రజితకు స్వర్ణం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఏపీ ఎస్ ఆర్ ఎమ్ యూని వర్సిటీ క్రీడాకారిణి కుంజా రజిత ప్రతిష్టాత్మక ఆసియా క్రీడల్లో మరో స్వర్ణాన్ని కైవసం చేసుకుంది. దక్షిణ కొరియాలోని గూమి నగరంలో గురువారం జరిగిన 26వ ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో భారత్ తరపున 400 మీటర్ల రిలే పరుగు జట్టులో పాల్గొన్న రజిత అత్యుత్తమ క్రీడా ప్రతిభను కనబరిచింది. ఫలితంగా భారత్ రిలే పరుగు జట్టు ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని దక్కించుకుంది. అంతర్జాతీయ స్థాయి భారత్ మహిళా రన్నర్లు జిస్నా మ్యాథ్యూ, రూప చౌదరి మరియు సుభ వెంకటేషన్‌లతో కూడిన 400 మీటర్ల రిలే పరుగు జట్టులో రజిత కూడా పాల్గొంది. ఈ జట్టు 3.34 సెకన్ల వ్యవధిలో నిర్ణీత దూరాన్ని చేరుకొని ఫైనల్స్ లో వియత్నం శ్రీలంక జట్లను అధిగమించింది. 2013 తర్వాత తిరిగి ఈ ఈవెంట్లో స్వర్ణ పతకం సాధించడం విశేషం. ఈ సందర్భంగా రజితను యూనివర్శిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్ అభినందించారు. అంతర్జాతీయ క్రీడల్లో రజిత చూపిన ప్రతిభ దేశ ప్రతిష్టని కాకుండా యూనివర్సిటీ కీర్తిని మరింత ఇనుమడింప చేసిందని వైస్ ఛాన్సర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా పేర్కొన్నారు. రజితలోని కసి పట్టుదల అంకితభావం ఆమెను విజయ తీరాలకు చేర్చాయని ప్రో వైస్ ఛాన్సర్ డాక్టర్ సతీష్ కుమార్ ప్రశంసించారు. స్పోర్ట్స్ డైరెక్టర్స్ అనూప్ సింగ్ సూర్యవంశ, సుస్మితా సింగ్, శ్రీపతి లతో పాటు పలువురు యూనివర్సిటీ ప్రముఖులు రజితకు శుభాకాంక్షలు తెలిపారు.

పోటీలను ప్రారంభిస్తున్న ఎసిబి రాష్ట్ర డైరెక్టర్ ఆర్.జయలక్ష్మీ

టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

అండర్-16 విభాగంలో బాలురు, బాలికల కోసం మూడు రోజుల గుంటూరు ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ శుక్రవారం ఇక్కడి బిఆర్ స్టేడియం సింథటిక్ టెన్నిస్ కోర్టులలో ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌లో 36 మంది కీడాకారులు పాల్గొన్నారు. టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎసిబి డైరెక్టర్ ఆర్. జయలక్ష్మి మాట్లాడుతూ వర్ధమాన క్రీడాకారులు టోర్నమెంట్‌లో తమ నైపుణ్యాలను పరీక్షించుకోవడానికి గొప్ప అవకాశం లభిస్తుందన్నారు. టోర్నమెంట్‌ను స్పాన్సర్ చేసినందుకు సీనియర్ టెన్నిస్ క్రీడాకారుడు ఎస్. రామకృష్ణను అభినందించారు. భారతదేశంలో బాల్యంలో ఊబకాయం పెరుగుతోందని పేర్కొంటూ, తల్లిదండ్రులు పిల్లలను క్రీడలు ఆడటానికి ప్రోత్సహించాలని మొబైల్ ఫోన్లు, గాడ్జెట్‌లకు దూరంగా ఉంచాలని ఆమె అన్నారు. ప్రభుత్వం గ్రాస్ రూట్ స్థాయిలో క్రీడా మౌలిక సదుపాయాలను సృష్టించడంలో దృష్టి పెడితే ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ హబ్‌గా ఆవిర్భవిస్తుందని అటవీ చీఫ్ కన్జర్వేటర్ బిఎన్ఎన్ మూర్తి అన్నారు. టెన్నిస్ పూర్తి క్రీడ అని, ఆటగాళ్ళు ప్రపంచంలో శాంతికి రాయబారులుగా ఎదిగారని ఆయన అన్నారు. ఇలాంటి టోర్నమెంట్లు పిల్లలు మరియు తల్లిదండ్రులలో ఆసక్తిని తిరిగి రేకెత్తిస్తాయని మరియు భవిష్యత్తులో గుంటూరు పిల్లలకు టెన్నిస్ హబ్‌గా ఆవిర్భవిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాను 63 ఏళ్లుగా ఈ ఆట ఆడుతున్నానని, ప్రస్తుతం అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య ర్యాంకింగ్స్‌లో నాల్గవ స్థానంలో ఉన్నానని ఆయన అన్నారు. రాష్ట్ర సమాచార కమిషనర్ పి. శామ్యూల్ జోనాథన్ మాట్లాడుతూ, ఆటగాళ్ళు ఆటను ఆస్వాదించాలని, ఓడిపోతే నిరాశ చెందవద్దని అన్నారు. సీనియర్ టెన్నిస్ కోచ్‌లు, బి. సాయి, అలపాటి సురేష్, అహ్మద్ కూడా హాజరయ్యారు.

కన్జర్వేషన్ రిజర్వ్‌గా ఉప్పలపాడు పక్షుల కేంద్రం

ప్రజాశక్తి-గుంటూరు

సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్

జిల్లాలోని పెదకాకాని మండలం, ఉప్పలపాడు పక్షుల కేంద్రాన్ని కన్జర్వేషన్ రిజర్వ్‌గా, మేడికొండూరు మండలం, సిరిపురంలోని మంచి నీటి చెరువును చిత్తడి నేలగా నోటిఫై చేస్తూ నిర్దేశిత మార్గదర్శకాలు ప్రకారం ప్రతిపాదన సిద్ధం చేయాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాల యంలో ఇన్‌చార్జి కలెక్టర్ అధ్యక్షతన జిల్లా చిత్తడి నేలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఉప్పలపాడు పక్షుల కేంద్రాన్ని వన్యప్రాణి చట్టం 1972 ప్రకారం కన్జర్వేషన్ రిజర్వ్‌గా, సిరిపురం గ్రామం లోని మంచినీటి చెరువును చిత్తడి నేలగా ప్రకటించడానికి నిర్వహించిన గ్రామ సభలు, నిబంధన వివరాలను జిల్లా అటవీశాఖ అధికారి ఎం.హిమశైలజ సంబంధిత శాఖల అధికారులకు తెలిపారు. ఈసంద ర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఏ భార్గవ్ తేజ ఉప్పలపాడు పక్షుల కేంద్రాన్ని కన్జర్వేషన్ రిజర్వుగా, సిరిపురంలోని మంచినీటి చెరువును చిత్తడి నేలగా నోటిఫై చేయడానికి గ్రామ సభలలో గ్రామస్తులు , సంబంధిత శాఖలైన రెవెన్యూ, పంచాయతీ, ఇరిగేషన్ , పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, అది కారులు సమ్మతి తెలిపినందున రాష్ట్ర స్థాయి ఆమోదం కోసం నోటిఫై ప్రతిపాదన సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్, పశుసంవర్ధక శాఖ జెడి సత్యనారాయణ, పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ఈఈ నజీమాబేగం, పెదకాకాని తహసిల్దార్ కృష్ణకాంత్ మండల సర్వేయర్ ఆంజనేయులు, ఈఓపిఆర్డీ శ్రీనివాసులు, మేడికొండూరు ఎంపిడిఓ తోట చందన, ఎఫ్ఆర్ఓ పోతురాజు పాల్గొన్నారు.

రెండోరోజూ జొమాటో కార్మికుల నిరసన

డిప్యూటీ లేబర్ కమిషనర్‌కు యూనియన్ నాయకుల వినతి

ప్రజాశక్తి-గుంటూరు

డిప్యూటీ లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న యూనియన్ నాయకులు, రైడర్లు

సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న జొమాటో కార్మికుల పరిష్కరించకపోగా, బెదిరింపులకు పాల్పడుతూ, అక్రమ కేసులు బనాయిస్తే ఆందోళన ఉధృతం చేస్తామని గిగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు సోగా బ్రహ్మయ్య, యూనియన్ గౌరవాధ్యక్షులు బి.ముత్యాలరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు అన్నారు. తగ్గించిన పేఅవుట్లు పెంచాలని, ఇన్సెంటివ్‌లు గతంలో మాదిరిగా ఇవ్వాలని తదితర సమస్యలపై చేపట్టిన ఆందోళన వరుసగా రెండో రోజూ కొనసాగింది. రైడర్లు జొమాటోను ఆఫ్‌లో పెట్టి నిరసన తెలియజేశారు. చర్చల కోసం పిలిచి వికలాంగుడు అని కూడా చూడకుండా బ్రహ్మయ్యపై దాడికి పాల్పడ్డారని యూనియన్ ఆధ్వర్యంలో పట్టాభిపురం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ముత్యాలరావు మాట్లాడుతూ వర్కర్ల సమస్యల పట్ల జొమాటో యాజమాన్యం తీరు మార్చుకోవాలన్నారు. రెండు నెలలుగా సమస్యలపై యాజమాన్యంతో మాట్లాడుతున్నా ఎటువంటి స్పందన లేని కారణంగానే కార్మికులు శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్నారని, కానీ యాజమాన్యం అక్రమ కేసులు పెడుతూ, బెదిరింపులకు పాల్పడటం సరికాదన్నారు. తప్పుడు కేసులు పెట్టిన యాజమాన్యాపై చర్యలు తీసుకోవాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యూనియన్ ఆధ్వర్యంలో డిప్యూటీ లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో జొమాటో గిగ్ వర్కర్స్ రణధీర్, శశికుమార్, వెంకట్, నరసింహారావు, వాల్మీకి తదితరులు పాల్గొన్నారు.

నల్లబర్లీ పొగాకు కొనుగోలు చేయాలి

2న తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలకు పిలుపు

ప్రజాశక్తి - పెదనందిపాడు

కాకుమాను మండలం పెద్దివారిపాలెంలో రైతులతో మాట్లాడుతున్న పాశం రామారావు

నల్ల బర్లీ పొగాకు కొనుగోలు చేయాలని కోరుతూ జూన్ 2వతేదీ తహశీల్దార్ కార్యాలయాల వద్ద రైతుల ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు తెలిపారు. శుక్రవారం పెదనందిపాడు మండలంలోని పెదనందిపాడు, నాగులపాడు, కాకుమాను మండలంలోని కొమ్మూరు, పెద్దివారిపాలెం, గార్లపాడు గ్రామాలలో పొగాకు రైతుల్ని కలసి సిపిఎం నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా నిల్వ ఉన్న పొగాకు బేళ్లను పరిశీలించారు. అనంతరం పాశం రామారావు మాట్లాడుతు గుంటూరు జిల్లాలో 86 వేల ఎకరాల్లో రైతులు నల్లబర్లీ పొగాకును పండించారని ఆయితే కొనే నాథుడు లేక దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారని అన్నారు. బాపట్ల , పల్నాడు, గుంటూరు జిల్లాలోని అనేక మండలాలలోని నల్లబర్లీ పొగాకు రైతులు రెండు నెలలుగా పొగాకును కొనుగోలు చేయాలని కోరుతూ సదస్సులు, ధర్నాలు, నిరాహార దీక్షలు, రాస్తారోకోలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం పొగాకు కొనుగోలు చేసే వ్యాపారులతో సమావేశాలు జరిపి కొనుగోలు చేయాలని చెప్పినా ఇప్పటివరకు ఒక కేజీ పొగాకు కూడా కొనుగోలు చేయలేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి, పర్చూరు ఎమ్మెల్యే పొగాకు వ్యాపారస్తులతో సమావేశాలు జరిపి వారిని పొగాకు కొనుగోలు చేయాలని కోరినప్పటికీ వారిలో ఏమాత్రం చలనం లేదని విమర్శించారు. .ఈ పరిస్థితుల్లో రైతాంగం పెద్ద ఎత్తున కదిలి ఆందోళన ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. శుక్రవారం రెండో తేదీ పెదనందిపాడు ఎమ్మార్వో కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు రావాలనికోరారు.కార్యక్రమంలో మండల నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, జంపని రామారావు, కన్నెగంటి చంద్రావు, ముజావర్ లతీఫ్, నల్లమోతు రాజేంద్ర, గారె యేసోబు,రామినేని శ్రీనివాసరావు, దొప్పలపూడి సుబ్బయ్య, యవాను, సుబ్బారావు, అంకారావు పాల్గొన్నారు.

కాలేయంలో నీటి బుడగలకు అరుదైన చికిత్స

కుక్కల ద్వారా వచ్చే ప్రాణాంతక వ్యాధిగా నిర్ధారణ

వైద్యులను అభినందించిన జిజిహెచ్ సూపరింటెండెంట్ రమణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కాలేయంలో నీటి బుడగలకు అరుదైన చికిత్స చేసి ప్రాణాన్ని కాపాడా మని గుంటూరు ఆస్పత్రి వైద్యులు డాక్టర్ వై.కిరణ్ కుమార్ తెలిపారు. రూ.10 లక్షల వరకు ఖరీదు అయ్యే వైద్యాన్ని ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా చేశామన్నారు. ఆస్పత్రిలో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలోఆయన మాట్లాడారు. ఒంగోలుకి చెందిన ప్రసాద్ అనే పేషంట్ తీవ్రమైన కడుపు నొప్పి తో గత 2 నెలలు గా ఇబ్బంది పడుతూ ఉన్నారు, ఒక రోజు కడుపు నొప్పి తో పాటు కామెర్లు, తీవ్రమైన చలి తో కూడిన జ్వరం రావడం వలన ఒంగోలు ప్రభుత్వ హాస్పిటల్‌కి వెళ్ళారు. అక్కడ డాక్టర్లు పరీక్షించి పెద్ద సమస్య ఉంది అని గుంటూరు ప్రభుత్వ హాస్పిటల్‌కి పంపించారు. గుంటూరు ప్రభుత్వ హాస్పిటల్‌కి గత నెలలో రాగా ప్రొఫెసర్ కిరణ్ కుమార్ పరీశీలించి వెంటనే అడ్మిట్ చేసుకొని కొన్ని పరీక్షలు చేయించాక కాలేయంలో నీటి బుడగల సమస్యగా గుర్తించారు. సాధారణంగా ఈ వ్యాధి కుక్కల వలన కలుషితమైన నీరు తాగడం లేదా సరిగా ఉడికించని మాంసం తినడం వలన వస్తూ ఉంటుందని డాక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు. ఆపరేషన్ చేసి ప్రాణాన్ని కాపాడామన్నారు. ఆపరేషన్ తరువాత పేషెంట్ ను సుమారు 30 రోజుల పాటు హాస్పిటల్ లో కిరణ్, వారి బృందం నిరంతరం పర్యవేక్షిస్తూ శుక్రవారం డిశ్చార్జి చేసినట్లు వివరించారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ ఎస్ వి రమణ వైద్య బృందానికి అభినందనలు తెలిపారు. డాక్టర్ కిరణ్‌కుమార్‌తో పాటు వైద్యులు నాగ సంతోష్‌కుమార్, సాదిక్ బాషా, వేణు గోపాల్ , మేఘన, అవిన్, హరి, మత్తు వైద్యులు పోలయ్య శాంసన్, శ్వేత , ప్రసాద్ , హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందిన రోగితో డాక్టర్ రమణ యశస్వి, వైద్య బృందం